# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

19.9.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 96 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# ఓట్ల దొంగకు రక్షగా ఈసీ

## కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి రాహుల్ ఆరోపణలు





- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు
- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ

**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.

మిగతా 4 లో

## చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ ఉద్దేశం



- బంగ్లా చొరబాటు దారులకు అండ
- ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
- రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

04

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం



రాహుల్ విమర్శలను ఖండించిన ఈసీ

అబద్ధాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం

రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

## తెలంగాణ టీచర్లు, ప్రొఫెసర్లకు బ్రిటిష్ శిక్షణ

- మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు
- ఎడ్యుకేషన్, టెక్నాలజీలో మరింత సహకారం
- సంసిద్ధత వ్యక్తం చేసిన బ్రిటిష్ హైకమిషనర్
- సీఎం రేవంత్‌రెడ్డితో లిండీ కామెరాన్ భేటీ
- తెలంగాణ విద్యార్థులకు సహకారిస్తామని హామీ

**హైదరాబాద్ :** భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు

మిగతా 2 లో





## ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో బీఆర్ఎస్ విమర్శలు

- మూడు పాటలను రాయించిన పార్టీ
- పాటలు విడుదల చేసిన కేటీఆర్

ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బీఆర్ఎస్ రూపొందించిన బతుకమ్మ పాటల సిడిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. అవన్నీ రాజకీయ పాటలే కావడం గమనార్హం.

## నువ్వెంత బచ్చాగాడివి

02

- జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా
- అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించి మాట్లాడు
- పార్లమెంటులో ఎన్ని వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
- కేటీఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి





## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

- పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

3వ పేజీలో

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



- 21 వేయి స్తంభాల ఆలయంలో తొలి బతుకమ్మ
- గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్ :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు.

మిగతా 2 లో



రాగల మూడు రోజులు

## భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

మరోమారు నగరంలో భారీ వర్షం


2వ పేజీలో

## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

- నిజమైన హైదరాబాద్ బస్తీల్లో..
- ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలి
- దిశ సమావేశంలో కిషన్ రెడ్డి

02





## ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

ఆది శ్రీనివాస్ ఫిర్యాదుతో వివరణ కోరిన ప్రభుత్వం

2వ పేజీలో

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రోటోకాల్ విస్మరించిన సిరిసిల్ల కలెక్టర్

## ఆదిశ్రీనివాస్ ఫిర్యాదుతో వివరణ కోరిని ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. బుధవారం ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతోపాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు. ఈ విషయంపై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఆది శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది.ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు(గురువారం) జిల్లావ్యాప్తంగా ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు కలెక్టర్ సంజయ్ ఝాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు వివరణ ఇవ్వాలని సీఎస్ ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం

# ఏఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్పీలుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ అదే స్థానంలో కొనసాగాలని ఉత్తర్వులు ఇచ్చింది. వేములవాడలో ఏఎస్పీగా పనిచేస్తున్నశేషాద్రిని రెడ్డి అదే స్థానంలో అడిషనల్ ఎస్పీగా , బైంసాలో ఉన్న అవినాష్ కుమార్‌ను, ఏటూరునాగారంలో ఏఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయను, భువనగిరిలో ఉన్న కంకణాల రాహుల్ రెడ్డిని, ఉట్నూర్‌లో ఏఎస్పీగా పని చేస్తున్న కాజల్ సింగ్‌కు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# లోకల్ అభ్యర్థి గుర్తింపులను తేల్చండి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో లోకల్ అభ్యర్థి గుర్తింపు వివాదాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వనపర్తి జిల్లా విద్యార్థి శశికిరణ్ పిటిషన్‌పై న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ సైనిక్ స్కూల్‌లో చదివినా శశికిరణ్‌ను తెలంగాణ కోటా కింద పరిగణించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అడ్వకేట్ జనరల్ సమాధానంతో ఈ కేసు ముగించింది. విద్యార్థికి వెబ్ ఆప్షన్ ఇచ్చేలా, కౌన్సెలింగ్‌కు పిలవాలని హైకోర్టు సూచించింది. సైనిక్ స్కూల్‌లో చదివిన తెలంగాణ విద్యార్థులకు పదేళ్ల వరకు రాయితీ కొనసాగించాలని ఆదేశించింది. అనంతరం పిటిషన్ డిస్పోజ్ చేసింది.

# రాగల మూడురోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య అనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు- సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూ-ర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# మరోమారు నగరంలో భారీ వర్షం

## లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు.. వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నగరంలో మ-రోసారి భారీ వర్షం అతలాకుతలం చేసింది. బుధవారం రాత్రికురిసిన వర్షం నుంచి తేరుకోక ముందే గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఐటీ-కారిడార్‌తో పాటు- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరికొన్ని గంటలపాటు- వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చేందుకు అవకాశముండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

# తెలంగాణ టీచర్లు, ప్రొఫెసర్లకు బ్రిటిష్ శిక్షణ

మొదటి పేజీ తరువాయి

అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు-



బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి

గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు



చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నువ్వెంత బచ్చాగాడివి

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా

## అసెంబ్లీ ఎన్నికలు కాదు.. జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

## పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే

## కేటీఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి



**ఖమ్మం, సెప్టెంబర్ 18:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంగా ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. నాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింది. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని పొంగులేటి అన్నారు. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలనుకున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్యను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు- వస్తాయని పొంగులేటి అన్నారు.



# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

## దిశ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. దిశ సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్ సహా పలువురు నేతలు, కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలు ఢీ: ముగ్గురు మృతి

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్18(ఆర్ఎన్ఎ):** ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని కొత్తమొల్గర సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలానికి చెందిన ముగ్గురు ప్రయాణికులు ఆటోలో భూత్పూర్ వైపు వెళు న్నారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ కొత్త మొల్గర సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గట్టుకాడిపల్లి గ్రామానికి చెందిన సంపల్లి వంశీ (24), హైదరాబాద్‌కు చెందిన నర్సింహారెడ్డి (57) ఘటనా స్థలంలోనే మృతి చెందారు.

# సింగరేణి ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అస్వస్థత

**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 18:** సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. కేటీకే 5 ఇంక్లైన్ రెండో లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని విషవాయువులు వెలువడ్డాయి. ఈ ప్రమాదంలో అన్వేశ్, ప్రదీప్ అనే ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన తోటి కార్మికులు బాధితులను చికిత్స నిమిత్తం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మొదటి షిఫ్ట్ ముగిసే సమయానికి ఈ దుర్ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ, ఫైర్, సేఫ్టీ సిబ్బంది ముమ్మర సహాయక చర్యలు చేపట్టారు. గని లోపల పంప్ ఆపరేటర్ చిక్కుకున్నట్లు- అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 కరీంనగర్



# ప్రభుత్వంపై బతుకమ్మ పాటలతో విమర్శలు

- 3 పాటలు రాయించిన బీఆర్ఎస్
- పాటలు విడుదల చేసిన కేటీఆర్







**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బీఆర్ఎస్ రూపొందించిన బతుకమ్మ పాటల సిడిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. అవన్నీ రాజకీయ పాటలే కావడం గమనార్హం. పండగపూట సర్కారును విమర్శిస్తూ ఉయ్యాల అన్న చరణంతో ఈ పాటలను వండి వార్చారు. మార్పు మార్పని వలలో మ నలను ముంచింద్రే వలలో.. అంటూ ఓ పాట.. మార్పు మార్పని మనం చేయి గుర్తుకు ఓటేస్తె అంటూ మరో పాట.. ఆరు గ్యారెంటీలు ఉయ్యాలో ఆగమే జేసింద్రు ఉ య్యాలో.. అంటూ మరో పాటను కేటీఆర్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ఆత్మ.. ఈ గడ్డకు పరిమితమైన పూల సింగిడి. ఆడబిడ్డల పండుగ.. ఈ పండగపూట పురాణ గాథలు, కథలు, రామాయణ, మహాభారత ఘట్టాలను పాటలుగా పాడుతూ ఉంటారు. తరతరాలుగా వస్తున్న పాటల మాదిరిగా రాజకీయ విమర్శలను చేస్తూ పాటలు రాసి పాడించి మరీ వాటిని ఆవిష్కరించారు. ఈ పాటలు నిజంగా బతుకమ్మ దగ్గర పాడేలాన ఉన్నాయా? పాడుతారా? అనేది పక్కన పెడితే బతుకమ్మ లాంటి పండుగను కూడా రాజకీయ వేదికగా వాడుకునేందుకు యత్నిస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. మొన్నటి వరకు బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసింది కవితమ్మ.. బ్రాండ్ అంబాసిడర్ ఆమెనే అంటూ చెప్పిన వాళ్లు సడెన్‌గా ఇవాళ మాటమార్చేశారు. బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని పాటల విడుదల సందర్భంగా చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ ను తెలంగాణ నుంచి వేరు చేసి రేవంత్ రెడ్డి మహిళల హృదయాలను గాయపరిచారన్నారు. ఈ నేల స్వభావం తెలిసిన పాలన మళ్ళీ రావాలన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మూడు పాటలను స్పెషల్‌గా రాయించామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగను గొప్పగా నిర్వహించామని చెప్పారు. కోటి మంది మహిళలను బతుకమ్మ చీరలతో గౌరవించిన నాయకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తన పాలనలో ఆడపడుచులను కన్నతండ్రిలా చూసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మ మాయం చేశారంటూ విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బతుకమ్మ ఆడుకునే అవకాశం కేసీఆర్ ఇచ్చారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగ కోసం లంబాడీ ఆడబిడ్డలు ఎదురు చూస్తుంటారని మాజీ ఎంపీ మాలోత్ కవిత చెప్పారు. తెలంగాణ జాగృతి సంస్థ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు బతుకమ్మ పండుగను కల్వకుంట్ల కవిత నిర్వహించే వారు. ఇందుకోసం ప్రత్యేకంగా పాటలు సిద్ధం చేసేవారు. అందులో రాజకీయాలకు తావులేకుండా బతుకమ్మ ప్రాశస్త్యాన్ని వివరించే అంశాలే ఉండేవి. ఇప్పుడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విడుదల చేసిన బతుకమ్మ పాటలన్నీ రాజకీయ పాటలే కావడం విమర్శలకు తావిస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తాను పుట్టిన ఊరు చింతమడక ఆహ్వానించింది. ఈ నెల 21న నిర్వహించే ఎంగిలిపూల బతుకమ్మ పండుగకు రావాలంటూ గ్రామస్తులు కవితను ఆహ్వానించారు. కవితను సిద్దిపేట జిల్లా చింతమడక వాసులు ఆహ్వానించడం విశేషం. తెలంగాణ భవన్‌లో రాజకీయ పాటలను బీఆర్ఎస్ విడుదల చేయడం, కవిత చింత మడకలో బతుకమ్మ పండుగకు వెళ్తుండటం హాట్ టాపిక్‌గా మారాయి.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు

### కలెక్టర్‌తో మాట్లాడిన కెటిఆర్

### రైతులకు అన్యాయం చేస్తే మరో లగచర్ల అంటూ హెచ్చరిక

**వికారాబాద్, సెప్టెంబర్ 18:** రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కేటీఆర్ హెచ్చరించారు . గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు. మోమిన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు. అయితే, కలెక్టర్‌ను హెచ్చరించిన వీడియో వికారాబాద్ జిల్లా వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది.



# నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

### పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

**నల్లగొండ, సెప్టెంబర్ 18:** తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

# వామనరావు దంపతుల హత్య కేసు

### మంథని కోర్టులో సమాచారం తీసుకున్న సిబిఐ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 :** రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. వామన్ రావు దంపతుల హత్య కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు మంథని కోర్టులో ప్రభుత్వ సమాచారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా వామన్ రావు స్వగ్రామమైన గుంజపడుగు వెళ్లి వివరాలను సేకరించారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించనున్నారు.

# కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

- రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం
- సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 18:** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ. 2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

# ఉత్తమ్ తండ్రికి సిఎం నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్18 :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి స్వర్గీయ ఎన్. పురుషోత్తం రెడ్డి 'సంవత్సర విమోకం' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో ఉత్తమ్ ,ఆయనభార్య పద్మావతితదితరులు ఉన్నారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### యూరియా సరఫరాలో నిర్లక్ష్యం

### కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18:** యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహార కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

# విమాన రెక్కల్లో ఇరుక్కుపోయిన పక్షి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 18:** ఈ మధ్యకాలంలో పలు విమానాలు పెను ప్రమాదాల నుంచి తృటిలో తప్పించుకుంటున్నాయి. తాజాగా ఎయిరిండియాకు చెందిన ఎక్స్‌ప్రెస్ విమానం పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు విమానం హైదరాబాద్‌కు బయలు దేరింది. టేకాఫ్ అయిన కొంత సమయానికే విమాన రెక్కలలో ఓ పక్షి ఇరుక్కుపోయింది. పక్షి ఇరుక్కోవడంతో విమాన ఇంజిన్ ఫ్యాన్ రెక్కలు దెబ్బ తిన్నాయి. ఇది గమనించిన పైలట్ చాకచక్యంగా విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేశారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 103 మంది ప్రయాణికులు ఉన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
4 కరీంనగర్ శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

## సంపాదకీయం



# అసెంబ్లీకి రాని నేతలు అవసరమా ?

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

# ఓట్ల దొంగకు రక్షగా ఈసీ

కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి రాహుల్ ఆరోపణలు

- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు
- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోప ణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడి నట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమా వేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నా రు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా లక్షలాది ఓట్లు తొలగించాల ని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నిక ల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూ స్తోం ఓదని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయి పోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్వే ర్‌ను ఉ పయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయం లో కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంక్ ఉన్న బూత్‌ల నుం చి వేలాది ఓట్లు తొలగించినట్లు వెల్లడించారు. వేరే రాష్ట్రా ల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షా నికి ఓటు వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీ-యజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

రాహుల్ విమర్శలను ఖండించిన ఈసీ

అబద్ధాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం


రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

# చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ ఉద్దేశం

- బంగ్లా చొరబాటుదారులకు అండ
- ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
- రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా



**పాట్నా, సెప్టెంబర్ 18:** ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



# నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18:** నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఇంటర్‌లో ఉత్తీర్ణత మరింత పెరగాలి

- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలి
- అన్ అకాడమీ క్లాసెస్ సద్వినియోగం చేసుకోవాలి
- యూ డైస్, ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేయాలి
- రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత మరింత పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్య, రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం, వివిధ అంశాలపై జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, సోషల్, బీసీ, ట్రైబల్, మైనార్టీ సంక్షేమ కళాశాలలు, టీజీ రెసిడెన్షియల్, మోడల్ స్కూల్, కేజీబీవీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఎన్ని ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి? ఎందరు విద్యార్థులు చదువుతున్నారో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారిని ఆరా తీయగా, మొత్తం 42 ప్రభుత్వ, 06 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 4302, సెకండ్ ఇయర్ లో 3874 మంది మొత్తం 8176 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ దృష్టికి డీఐఈఓ తీసుకెళ్లారు. అనంతరం అన్ని కళాశాలల్లో గత ఏడాది ఎంత మంది విద్యార్థులు పాస్ అయ్యారో.. కళాశాల వారిగా సమీక్షించారు. ఉత్తీర్ణత తక్కువ ఉన్న కళాశాలల ప్రిన్సిపాళ్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో యూ డైస్, ఎఫ్ ఆర్ ఎస్ వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రెసిడెన్షియల్ కళాశాలల్లో ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు వచ్చేలా తీర్చిదిద్దాలని, గత ప్రశ్న పత్రాలు తీసుకొని విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని, అన్ అకాడమీ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి ప్రతి కళాశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అటవీ జంతువులు, కోతులతో ఇబ్బందులు ఎదురవుతున్న విద్యాలయాల బాధ్యులు సోలార్ ఫెన్సింగ్ కోసం జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అవసరమైన మేర వాటిని అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- బీసీ, దళిత సంఘాల డిమాండ్



**నేటి సాక్షి, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో సిరిసిల్ల కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను అవమానపరిచి అగౌరపరచినందున అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాలు, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్పీ మహేష్ బి గీతెకు ఫిర్యాదు చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డం నరసయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, పద్మశాల సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాసు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాగుల రాములు, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు కంసాల మల్లేశం , బీసీ సేన జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రవీణ్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ లు గురువారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ప్రొటోకాల్‌పాటించకుండా మధ్యలోనే వచ్చి తన కారు సైరన్ సౌండ్ మోగించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రజా పాలన దినోత్సవాన్ని అగౌరపరిచి అవమానించారన్నారు. ఉద్దేశపూర్వకంగా ఒక బీసీ బిడ్డ ఆయన ఆది శ్రీనివాసును ప్రొటోకాల్‌పాటించకుండా అవమానపరిచిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసిన అనంతరం పైఅధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆది శ్రీనివాస్ పై జరిగిన అవమానం యావత్తు బీసీ ,దళితులకు జరిగిన అవమానంగా మేము భావిస్తున్నామన్నారు. చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా పని చేయాలి

## ఎస్పీ మహేష్ బి. గీతే

## ప్రతిభ కనబర్చిన సైబర్ వారియర్లకు ప్రోత్సాహకాలు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా వారియర్‌లు పనిచేయాలని ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్‌లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో కృషి చేసిన సైబర్ సెల్ ఆర్ఎస్ఐ జునైద్, డిస్ట్రిక్ట్ సైబర్ క్రైం ఎస్ఐ శ్రీకాంత్, వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర, సిరిసిల్ల టౌన్ కానిస్టేబుల్ వెంకటరమణకు ఎస్పీ ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సైబర్ క్రైం దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్క రించేలా సైబర్ వారియర్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో నియమింపబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వర గా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నంబర్‌కు, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ గానీ దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్‌ని సంప్రదించాలని పేర్కొన్నారు.









# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**నేటి సాక్షి, కరీంనగర్:** పేదలకు వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని ఎంఐఎం కరీంనగర్ నాయకుడు అజర్‌దబీర్‌పేర్కొన్నారు. ముగ్గురికి సీఎంఆర్ ఎఫ్‌చెక్కులు మంజూరు కాగా, వాటిని గురువారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నటువంటి వారికి సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుం దన్నారు. ప్రభుత్వ సాయాన్ని పేదలు ఉపయోగించుకోవాలని సూచించారు. తమకు సీఎంఆర్ఎఫ్‌మంజూరయ్యేలా కృషి చేసిన 5వ డివిజన్‌కార్పొరేటర్ సాహెర బాను, మాజీ డిప్యూటీ మేయర్‌అబ్బాస్‌సమీకి బాధితుల బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.



# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల పట్టణంలోని ఖిలాగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో 'స్వస్త్ నారీ-స్వస్త్ పరివార్ అభియాన్' లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రతి మహిళ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆయన మరింతగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలకు వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్‌పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఉపవైద్యాధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా. ఆకుల శ్రీనివాస్, వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజన్న ఆదాయం కోటి 21 లక్షలు



**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ ఆదాయం రూ.1 కోటి,21 లక్షల,70 వేల 150 వచ్చినట్టు కార్యనిర్వహణాధికారిహౌరమాదేవి తెలిపారు. 29 రోజులకు సంబంధించిన హుండీలను గురువారం లెక్కించినట్టు చెప్పారు. ఇందులో నగదు రూ.1,21,70,150, మిశ్రమ బంగారం 064 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, 7 కిలోల 300 గ్రాముల మిశ్రమ వెండి, సమకూరినట్టు చెప్పారు. ఈ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు, అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు.



# నేడు లంబాడిల ఆత్మ గౌరవ సభ

## 'చలో హైదరాబాద్'కు తరలిరావాలని మాజీ ఎంపీ మాలోత్ కవిత పిలుపు

**నేటి సాక్షి, మహబూబాబాద్ (బీఆర్ నాయక్):** లంబాడాలను ఎస్టీ జాబితాను నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ నేడు(శుక్రవారం) హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టిన 'లంబాడీల ఆత్మగౌరవ సభ'కు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మహబూబాబాద్‌జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాటలాడుతూ మహబూబాబా ద్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో గిరిజన ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అన్ని కులాసంఘాలు విద్యార్థి ఉద్యోగ యువజన నిరుద్యోగ రాజకీయ మహిళా వర్తక వ్యాపార కార్మిక కళాకారులు సాధుసంఘాలు కలిసి మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ కొరకు లంబాడీలు వలస వాదులు కాదు.. లంబాడీలు మూలవాసులు.. అని, భారతదేశానికే స్వతంత్రం రాకముందే లంబాడీలకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నదని, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం, నిజాం పాలన కాలంలోనే లంబాడీలను ఎస్టీలుగా గుర్తించారన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితాను నుంచి తొలగించాలని చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



## సహజసిద్ధమైన డ్రింక్స్

# రోజూ తాగండి

## మీ లివర్ క్లీన్ అవుతుంది..!



ప్రస్తుత తరుణంలో మనం పాటిస్తున్న అనేక ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అలాగే డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొందరు పలు ఇతర రోగాలతో కూడా సతమతం అవుతున్నారు. అయితే చాలా వరకు వ్యాధులు సరైన జీవనశైలిని పాటించకపోవడం వల్లనే వస్తాయి. ఇక లివర్ ఆరోగ్యం విషయానికి వస్తే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల లివర్ ఆరోగ్యం కూడా అప్పుడప్పుడు మందగిస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన లివర్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల సహజసిద్ధమైన డ్రింక్స్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తరచూ తాగడం వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది.

**నిమ్మరసం, అల్లం..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు గాను ఉపయోగపడే సహజసిద్ధమైన డ్రింక్స్ ఏమిటో, వాటిని ఎలా తయారు చేసుకోవాలో, వాటి వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ క్లీన్ అయ్యేందుకు గాను నిమ్మరసం, అల్లం రసం ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ డ్రింక్‌ను తయారు చేసేందుకు గాను ముందుగా ఒక కప్పు గోరు వెచ్చని నీళ్లను తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ ముక్కను పూర్తిగా పిండాలి. అందులోనే కొద్దిగా అల్లం రసం కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. తరువాత 30 నిమిషాలు వేచి ఉండి బ్రేక్ ఫాస్ట్ చేయాలి. ఇలా రోజూ ఈ డ్రింక్‌ను ఎప్పటికప్పుడు తయారు చేసి తాగడం వల్ల లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. నిమ్మరసం, అల్లం రసంలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను క్లీన్ చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి.

**పసుపు, బీట్ రూట్ జ్యూస్..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు పసుపు, బీట్ రూట్ జ్యూస్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక చిన్న బీట్ రూట్‌ను తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం ఆ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులోనే కొద్దిగా పసుపు వేసి కలపాలి. తరువాత జ్యూస్‌లా పట్టాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారు చేసిన మిశ్రమంలోంచి ఒక కప్పు మోతాదు జ్యూస్‌ను తీసుకుని ఉదయం పరగడుపునే సేవించాలి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడవచ్చు.

**డాండెలియోన్ వేరు..**

డాండెలియోన్ అనే మొక్కకు చెందిన వేర్లు కూడా లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మొక్కకు చెందిన ఎండబెట్టిన వేర్లు మనకు మార్కెట్ లో లభిస్తాయి. వీటిని తెచ్చి శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నిల్వ చేసుకోవాలి. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసుకున్న డాండెలియోన్ మొక్క వేరు ముక్కను వేసి సన్నని మంటపై 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత ఆ నీటిని వడకట్టి తాగేయాలి. ఈ మొక్క వేరు వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. పిత్తాశయంలో పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. కనుక ఈ వేరుతో డికాషన్ తయారు చేసి రోజూ తాగుతుంటే లివర్‌ను క్లీన్‌గా ఉంచుకోవచ్చు. లివర్‌కు చెందిన అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే ఈ డ్రింక్స్ అన్నీ సహజసిద్ధమైనవే అయినప్పటికీ లివర్ సమస్య ఉన్నవారు వైద్యుల సలహా మేరకు వీటిని తాగడం మంచిది.



# బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగవచ్చా..?

## తాగితే ఏం జరుగుతుంది..? ఎవరు తాగకూడదు..?

ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది నిత్యం సేవిస్తున్న పానీయాల్లో కాఫీ మొదటి స్థానంలో ఉంటుంది. విదేశీయులు టీ కన్నా కాఫీని అధికంగా తాగుతారు. అయితే సాధారణ కాఫీ కాకుండా వారు బ్లాక్ కాఫీని ఎక్కువగా సేవిస్తుంటారు. బ్లాక్ కాఫీని సేవిస్తే అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉంటాయి. చక్కెర కలపకుండా కేవలం కాఫీ డికాషన్‌ను మాత్రమే తాగుతారు. దీన్నే బ్లాక్ కాఫీ అంటారు. కొందరు రుచి కోసం ఇందులో తేనె కలుపుకుంటారు. అయితే తేనె మాత్రమే కాదు, ఇందులో నిమ్మరసం కూడా కలుపుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగితే ఇంకా ఎక్కువ లాభం కలుగుతుందని వారు అంటున్నారు. ఇందులో తేనెను కూడా జోడించవచ్చు. దీంతో పోషకాలు, ఔషధ విలువల శాతం మరింత పెరుగుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి సేవిస్తే ఎంతో రుచిగా ఉంటుంది. అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తుంది. కాఫీ, నిమ్మరసంలో అనేక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ ఉంటుంది. నిమ్మరసంలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..**

బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగితే బరువు తగ్గుతారని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ విధంగా తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నిమ్మరసం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ నుంచి బయట పడవచ్చు. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. బ్లాక్ కాఫీలో కలిపే నిమ్మరసం కారణంగా అందులోని విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి సేవించడం వల్ల అధిక బరువు సమస్యపై మ్యాజిక్ లా పనిచేస్తుందని చాలా మంది విశ్వసిస్తారు. అయితే ఇది నిజమే అయినప్పటికీ కేవలం బ్లాక్ కాఫీని సేవించడం వల్లే బరువు తగ్గుతామని, వ్యాయామం చేయాల్సిన పనిలేదని అనుకోవడం పొరపాటే అవుతుంది. ఎందుకంటే సరైన డైట్ ను పాటిస్తూ రోజూ బ్లాక్ కాఫీని నిమ్మరసంతో కలిపి సేవిస్తూ వ్యాయామం చేస్తుంటే బరువు త్వరగా తగ్గుతారు. ఫలితం త్వరగా వస్తుంది. ఇక బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలపాలా, వద్దా అని కూడా చాలా మంది సందేహిస్తుంటారు. ఇందులో ఆలోచించాల్సిన పనిలేదు. బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి తాగవచ్చు. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే అసిడిటీ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. కాఫీ, నిమ్మరసం రెండూ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటాయి కనుక ఈ రెండింటినీ కలిపి తాగితే అసిడిటీ ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక బ్లాక్ కాఫీలో నిమ్మరసం కలిపి సేవించేవారు ఈ జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. దీంతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# మీల్ మేకర్‌లను తినవచ్చా..?

## మనకు ఏదైనా హాని జరుగుతుందా..? వీటిని ఎవరు తినకూడదు..?

మీల్ మేకర్‌ల గురించి అందరికీ తెలిసిందే. వీటినే సోయా చంక్స్ అని కూడా పిలుస్తారు. వీటితో అనేక రకాల కూరలను చేస్తుంటారు. పులావ్, రైస్, బిర్యానీ వంటి వంటకాల్లోనూ వీటిని వేస్తుంటారు. మీల్ మేకర్‌లు ఎంతో రుచిగా ఉంటాయి. కనుక వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. నాన్ వెజ్ తినని వారికి వీటిని శాకాహార మాంసంగా చెబుతుంటారు. ఎందుకంటే మీల్ మేకర్‌లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. కనుక శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను ఇవి అందిస్తాయి. అందుకనే శాకాహారులు మీల్ మేకర్‌లను అధికంగా తింటుంటారు. అయితే మీల్ మేకర్‌లను తినకూడదని, వాటిని కృత్రిమంగా తయారు చేస్తారు కనుక మన ఆరోగ్యానికి హాని చేస్తాయని చాలా మంది విశ్వసిస్తారు. మరి ఇవి నిజంగానే మన ఆరోగ్యానికి హానికరమా..? వీటిని అసలు తినకూడదా..? వైద్య నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారు..? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



**ఎలా తయారవుతాయి..?**

మీల్ మేకర్‌లను సోయా బీన్ నూనె నుంచి తయారు చేస్తారు. సోయాబీన్ నూనెను తయారు చేయగా మిగిలిన పదార్థాన్ని సోయా పిండిగా మారుస్తారు. దీంతో మీల్ మేకర్‌లను తయారు చేస్తారు. ఈ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక మీల్ మేకర్లు స్పాంజిలా మెత్తగా ఉంటాయి. కాబట్టే వీటిని తింటే నాన్ వెజ్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. కనుక వెజిటేరియన్లు మీల్ మేకర్‌లను నాన్ వెజ్ గా భావించి ఇష్టంగా తింటుంటారు. ఇక మీల్ మేకర్‌లలో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినని వారికి ఈ ప్రోటీన్లు ఎంతో మేలు చేస్తాయి. ప్రోటీన్ల కోసం వారు మీల్ మేకర్‌లపై ఆధారపడవచ్చు. 100 గ్రాముల మీల్ మేకర్‌లను తింటే సుమారుగా 50 గ్రాముల మేర ప్రోటీన్ లభిస్తుంది. కనుక ప్రోటీన్లకు మీల్‌మేకర్లను ఉత్తమ వనరుగా చెప్పవచ్చు. ప్రోటీన్ల వల్ల కండరాల నిర్మాణం జరుగుతుంది. కండరాలకు శక్తి లభిస్తుంది. దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. చక్కని దేహాకృతి సొంతం అవుతుంది.

**అనేక లాభాలు..**

మీల్ మేకర్లను తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త నాళాలు ఆరోగ్యంగా మారుతాయి. గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. మీల్ మేకర్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మీల్‌మేకర్‌లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు వీటిని తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. మీల్ మేకర్‌లను తినడం వల్ల క్యాల్షియం అధికంగా లభించి ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. దీని వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వీరు తినకూడదు..**

మీల్ మేకర్‌లలో ఐరన్, పొటాషియం, మెగ్నిషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రక్తాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇన్ఫెక్షన్లు రాకుండా చూస్తాయి. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తాయి. ఇంకా ఎన్నో రకాల విధులను నిర్వర్తిస్తాయి. ఇలా మీల్ మేకర్‌లను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు. కనుక మీల్ మేకర్‌లను తినాలా.. వద్దా.. అని సందేహించాల్సిన పనిలేదు. వీటిని నిరభ్యంతరంగా తినవచ్చు. ఎలాంటి దుష్పరిణామాలు కలగవు. అయితే మార్కెట్‌లో ఎక్కడ పడితే అక్కడ లభించే మీల్ మేకర్‌లను వాడకూడదు. బ్రాండెడ్ కంపెనీలకు చెందిన వాటిని వాడితేనే మేలు జరుగుతుంది. మీల్ మేకర్లలో ఐసోఫ్లేవోన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. కనుక థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వీటిని తినకూడదు. లేదంటే శరీరంలో అయోడిన్ లోపం ఏర్పడి థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువవుతుంది. కొందరికి సోయా ఉత్పత్తులు పడవు. అలర్జీ ఉంటుంది. అలాంటి వారు కూడా మీల్ మేకర్‌లను తినకూడదు. కిడ్నీ స్టోన్లు ఉన్నవారు, గౌట్ సమస్య ఉన్నవారు, హార్మోన్ సమస్యలు ఉన్నవారు వీటిని తినకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ మీల్ మేకర్‌లను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# బ్రౌన్ షుగర్ వర్సెస్ వైట్ షుగర్..

**ఆరోగ్యానికి ఏది మంచిది?**

టీ నుండి డెజర్ట్‌ల వరకు, చక్కెర మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. కానీ, దానిని పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది. ఎందుకంటే, ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఇది మధుమేహం, గుండె సమస్యలకు కూడా దారితీస్తుంది. ఎక్కువ తీపి తినడం వల్ల కావిటీస్ ప్రమాదం కూడా పెరుగుతుంది.

రోజువారీ పనులకు శక్తిని నిర్వహించడానికి శరీరానికి గ్లూకోజ్ అవసరం, కానీ పండ్లు, గింజలు, తృణధాన్యాలు వంటి సహజ వనరుల నుండి కూడా దీనిని పొందవచ్చు. చక్కెర ప్రత్యామ్నాయాలలో తేనె, బెల్లం, స్టెవియా, ఖర్జూర సిరప్, కొబ్బరి చక్కెర ఉన్నాయి. మీరు బ్రౌన్ షుగర్ గురించి కూడా విని ఉండవచ్చు. అయితే, బ్రౌన్ షుగర్ లేదా వైట్ షుగర్.. ఆరోగ్యానికి ఈ రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది? ఈ రెండింటి మధ్య తేడా ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..



**వైట్ షుగర్ ఎలా తయారవుతుంది?**

చెరకు రసం నుండి వైట్ షుగర్ ఉత్పత్తి అవుతుంది. రసాన్ని తీసిన తర్వాత, వేడి చేసే ప్రక్రియ జరుగుతుంది, ఇది మూడు దశల్లో పూర్తవుతుంది: మొదట, ముడి రసాన్ని వేడి చేస్తారు, తరువాత సల్ఫేట్ రసాన్ని వేడి చేస్తారు, ఆపై శుద్ధి చేసిన రసాన్ని వేడి చేస్తారు. చక్కెరను తయారు చేసినప్పుడు, అది లేత గోధుమ రంగులో ఉంటుంది, ఆపై దానిని స్ఫటిక స్వచ్ఛత కోసం సల్ఫర్ డయాక్సైడ్‌ను ఉపయోగిస్తారు.

**బ్రౌన్ షుగర్ ఎలా తయారవుతుంది?**

బ్రౌన్ షుగర్ అనేది తెల్ల చక్కెరను పోలి ఉండే చక్కెర. ఇది వాస్తవానికి పూర్తిగా శుద్ధి చేసిన చక్కెరకు మొలాసిస్‌ను జోడించడం ద్వారా తయారు చేయబడుతుంది. ఇది దాని రంగును మారుస్తుంది. దాని పోషక విలువను కొద్దిగా ప్రభావితం చేస్తుంది. ఉపయోగించిన మొలాసిస్ మొత్తం ముదురు లేదా తేలికపాటి చక్కెర పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

**రెండింటిలోనూ ఏది ప్రయోజనకరమైనది?**

బ్రౌన్ షుగర్‌లో బెల్లం కలపడం వల్ల కొంత పోషక విలువలు ఉంటాయి. అయితే, కేలరీల విషయానికి వస్తే, బ్రౌన్ షుగర్, వైట్ షుగర్ రెండూ దాదాపు ఒకే మొత్తంలో కేలరీలను కలిగి ఉంటాయి, కాబట్టి రెండింటినీ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. మీ ఆహారంలో నేరుగా తక్కువ మొత్తంలో చక్కెరను చేర్చుకోవడం ఉత్తమం. పండ్లు, గింజలు, మీ రోజువారీ దినచర్యలో ఇతర ఆహారాలు వంటి సహజ ఆహారాలు మీ శరీర చక్కెర అవసరాలను తీర్చడానికి సహాయపడతాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా...


# గ్రూప్–బీలో సూపర్–4కు చేరేదెవరో?

## క్వాలిఫికేషన్ కోసం తీవ్ర ఉత్కంఠ

ఆసియా కప్ 2025లో లీగ్ దశ ముగింపుకు చేరుకోవడంతో గ్రూప్–బీలోని మూడు జట్ల మధ్య సూపర్–4 క్వాలిఫికేషన్ కోసం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే గ్రూప్–ఏ నుంచి భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తమ స్థానాలను పదిలం చేసుకున్నాయి. గ్రూప్–బీలో మాత్రం సూపర్–4 క్వాలిఫికేషన్ జట్ల గురించి ఇంకా స్పష్టత రాలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న ఈ రేసులో ప్రతి బంతి, ప్రతి పరుగు ఎంతో కీలకమైనది. నేడు శ్రీలంక, అఫ్గానిస్తాన్ మధ్య జరుగనున్న మ్యాచ్‌తో గ్రూప్–బీలో అర్హత సాధించే జట్ల భవితవ్యం నిర్ణయం కానుంది. గ్రూప్–బీలో మూడు జట్లలో ఒక్కొక్కరికి వారి అర్హత అవకాశాలు వేర్వేరుగా ఉన్నాయి. బంగ్లాదేశ్ తమ అన్ని లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసింది. ఇప్పుడు వారి భవితవ్యం శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య నేడు జరగబోయే మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంది. బంగ్లాదేశ్ తన లీగ్ మ్యాచ్‌లన్నీ పూర్తి చేసుకుని తమ భవితవ్యం కోసం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడుతోంది. శ్రీలంక గనుక అఫ్గానిస్తాన్‌ను ఓడిస్తే బంగ్లాదేశ్ సూపర్–4లోకి వెళ్తుంది. కానీ అఫ్గానిస్తాన్ గెలిస్తే బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అందుకే బంగ్లాదేశ్ అభిమానులు శ్రీలంక విజయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అఫ్గానిస్తాన్ గనుక శ్రీలంకను 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో ఓడిస్తే, బంగ్లాదేశ్ నెట్ రన్ రేట్ శ్రీలంక కంటే మెరుగ్గా ఉంటుంది. ఈ పరిస్థితిలో బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ రెండూ క్వాలిఫై అవుతాయి. అఫ్గానిస్తాన్ క్వాలిఫికేషన్ సమీకరణం చాలా సులభంగా ఉంది. కానీ వారికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అఫ్గానిస్తాన్ శ్రీలంకను ఏ తేడాతో ఓడించినా, వారి నెట్ రన్ రేట్ బంగ్లాదేశ్ కంటే మెరుగ్గా ఉన్నందున శ్రీలంకతో కలిసి సూపర్–4లో అడుగుపెడుతుంది 70 లేదా అంతకంటే ఎక్కువ పరుగుల తేడాతో గెలిచినా, లేదా లక్ష్యాన్ని 50 లేదా అంతకంటే ఎక్కువ బంతులు మిగిలి ఉండగానే ఛేదించినా, అఫ్గానిస్తాన్ బంగ్లాదేశ్‌తో కలిసి అర్హత సాధిస్తుంది. ఈ టోర్నీలో శ్రీలంక ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వారి క్వాలిఫికేషన్ అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, వారు జాగ్రత్తగా ఉండాలి. శ్రీలంక అఫ్గానిస్తాన్‌ను ఏ తేడాతో ఓడించినా, వారు గ్రూప్ టాపర్‌గా నిలిచి బంగ్లాదేశ్‌తో కలిసి సూపర్–4కు వెళ్తారు. ఒకవేళ శ్రీలంక ఓడిపోయినా, ఓటమి తేడా 70 పరుగుల కంటే తక్కువగా ఉండాలి. అలా జరిగితే, బంగ్లాదేశ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది, శ్రీలంక, అఫ్గానిస్తాన్ క్వాలిఫై అవుతాయి. అఫ్గానిస్తాన్ లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు, శ్రీలంక వారు 12.2 ఓవర్లలోపు (అంటే 46 బంతులు మిగిలి ఉండగానే) లక్ష్యాన్ని పూర్తి చేయకుండా జాగ్రత్త పడాలి. అలా జరిగితే శ్రీలంక నెట్ రన్ రేట్ దెబ్బతిని క్వాలిఫికేషన్ కష్టం అవుతుంది.



# ఐసీసీ నెం.1 బౌలర్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి



భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్తానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్తానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి. మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీ లు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్తానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హోదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యుమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

# పతకం లేకుండానే నిష్క్రమించిన అథ్లెట్లు

ప్రపంచ అథ్లెటిక్స్‌లో 2025 ఫైనల్స్?లో భారత జావెలిన్ త్రోయర్స్ నీరజ్ చోప్రా, సచిన్ యాదవ్ నిరాశపర్చారు. గురువారం జరిగిన ఫైనల్?లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చినప్పటికీ ఈ ఇద్దరూ పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించారు. సచిన్ ఆశలు రేకెత్తించినా, 4న స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. మరోవైపు నీరజ్ 8వ స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక పారిస్ ఒలింపిక్స్? గోల్డ్ మెడల్ విజేత పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ కూడా పతకం లేకుండానే టోర్నీని ముగించాడు. అతడు 10వ స్థానానికి పరిమితం అయ్యాడు. స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా ఈ పోటీలో సాధించిన బెస్ట్ త్రో 84.03 మీటర్లు. దీంతో అతడు 8 ప్లేస్?కు పరిమితమై పతకం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అయితే 2021లో టోక్యో ఒలింపిక్స్ తర్వాత, నీరజ్ చోప్రా పతకం లేకుండా ఏ ఈవెంట్‌నూ ముగించలేదు. గత నాలుగేళ్లలో మెడల్ సాధించకుండా టోర్నీ నుంచి నీరజ్ నిష్క్రమించడం ఇదే తొలిసారి. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 10వ స్థానంలో నిలిచాడు. భారత మరో ఆథ్లెట్ సచిన్ యాదవ్ ఈ ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. 86.27 మీటర్లు వ్యక్తిగత అత్యుత్తమ త్రో విసిరాడు.



**ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో జావెలిన్ త్రోలో గత విజేతల జాబితా ఇదే..**

1983–హెల్సింకి(వేదిక)–డెట్లెఫ్ మైఖేల్ (తూర్పు జర్మనీ)
1987–రోమ్–సెప్పో రాటీ (ఫిన్లాండ్)
1991–టోక్యో–కిమ్మో కిన్నునెన్ (ఫిన్లాండ్)
1993–స్టట్‌గార్ట్–జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1995–గోథెన్‌బర్గ్–జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
1997–ఏథెన్స్–మారియస్ కార్బెట్ (దక్షిణ ఆఫ్రికా)
1999– సెవిల్లే–అకీ పార్వియైనెన్ (ఫిన్లాండ్)
2001–ఎడ్మంటన్– జాన్ జెలెజ్నీ (చెక్ రిపబ్లిక్)
2003–సైంట్–డెనిస్– సెర్గీ మకరోవ్ (రష్యా)
2005–హెల్సింకి–ఆంద్రస్ వర్నిక్ (ఎస్టోనియా)
2007–ఒసాకా–టెరో పిట్‌కమాకీ (ఫిన్లాండ్)
2009–బెర్లిన్–ఆంద్రియాస్ థోర్కిల్డ్‌సెన్ (నార్వే)
2011–డేగు–మతియాస్ డి జోర్డో (జర్మనీ)
2013–మాస్కో–విటెజ్స్లావ్ వెసెలీ (చెక్ రిపబ్లిక్)
2015–బీజింగ్–జూలియస్ యెగో (కెన్యా)
2017–లండన్–జోహాన్నెస్ వెట్టర్ (జర్మనీ)
2019 –దోహా–ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2022 –యూజీన్–ఆండర్సన్ పీటర్స్ (గ్రెనడా)
2023–బుడాపెస్ట్– నీరజ్ చోప్రా (భారత్)
2025–టోక్యో–కెషోర్న్ వాల్కాట్ (ట్రినిడాడ్ అండ్ టొబాగో)

# ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శ్రేయాస్ అయ్యర్

టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా–ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా–ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు. శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరఫున ఆడుతూ, మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా–ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అయ్యర్ విఫలమైనప్పటికీ.. ఇండియా–ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా–ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా–ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు. అయినప్పటికీ, ఇండియా–ఎ బ్యాట్స్‌మెన్లు కూడా ధీటుగా బదులిచ్చారు.. కానీ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ మాత్రం భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం.



# భారత్‌కు మా క్రికెట్‌ను కూల్చే శక్తి ఉంది

## పీసీబీ మాజీ చైర్మన్ రమీజ్ రాజా



ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై జరిగిన వివాదం అనంతరం మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ చేసిన డిమాండ్ పాక్ క్రికెట్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది. ఈ వివాదంపై పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రాజా కూడా స్పందించి బీసీసీఐపై ఆరోపణలు చేశారు. అయితే ఆయనే గతంలో భారత్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(%ూజదీ%) ఛైర్మన్ గా ఉన్న సమయంలో రమీజ్ రాజా భారత్‌ను ప్రశంసించారు. 2021లో రమీజ్ రాజా మాట్లాడుతూ.. "ఐసీసీ ఒక రాజకీయ సంస్థ. ఐసీసీ ఆదాయంలో 90 శాతం భారత్ నుంచే వస్తుంది. పీసీబీకి వచ్చే నిధుల్లో 50 శాతం ఐసీసీ నుంచే వస్తుంది. భారత్‌లోని వ్యాపార సంస్థలే పాకిస్థాన్ క్రికెట్‌ను నడుపుతున్నాయి. రేపు భారత ప్రధాని ఒక నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌కు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఆపేస్తే, ఈ క్రికెట్ బోర్డు కుప్పకూలిపోతుంది" అని రమీజ్ రాజా చెప్పారు అయితే ఇప్పుడు అదే రమీజ్ రాజా బీసీసీఐని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. భారత్–పాక్ మ్యాచ్ అనంతరం జరిగిన వివాదానికి పైక్రాఫ్ట్ కారణమని ఆరోపించారు. ఒకప్పుడు భారత క్రికెట్ శక్తిని పొగిడిన ఆయన ఇప్పుడు మాట మార్చడంపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలనే పీసీబీ డిమాండ్ ను ఐసీసీ పట్టించుకోలేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ జట్టు యూఏఈతో మ్యాచ్ ఆడి, కష్టపడి గెలిచి సూపర్–4కు చేరింది. ఈ విజయంతో సెప్టెంబర్ 21 దుబాయ్‌లో మళ్లీ భారత్‌తో తలపడనుంది. ఓ వైపు మ్యాచ్‌లకు ముందు వివాదాలు.. మరోవైపు పాక్ జట్టు ఆటతీరుపై ప్రశ్నలు ఉన్నప్పటికీ.. ఈ మొత్తం డ్రామా చివరకు ఇరు జట్ల మధ్య మరో రసవత్తరమైన పోరుకు దారి తీసింది.



# ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్‌ను ఓడించగలవు

## మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సాధించిన అద్భుతమైన విజయం అనంతరం పాక్ జట్టుపై విమర్శల పరంపర కొనసాగుతోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







# కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా

## దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి

ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు- రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది. అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడతానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుందని మంచు లక్ష్మి చెప్పారు.



# ఓజీ నుంచి ప్రకాశ్ రాజ్ పోస్టర్ విడుదల




పవన్ కల్యాణ్ హీరోగా 'ఓజీ' సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రంలో ఆయన 'సత్య దాదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రకాశ్ రాజ్ సీరియస్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ ఆధారంగా ఆయన పాత్ర కీలకమని అర్థమవుతోంది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'ఓజీ' రూపొందుతోంది. ఇందులో పవన్ ఇప్పటి వరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



# కల్కి-2 నుంచి తప్పకున్న దీపిక

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 నుంచి దీపక తప్పకున్నారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు- ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. నిర్మాణ సంస్థ ప్రకటనతో అభిమానులు షాక్ అవుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపికా పేరు నిత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ఇటీ-వల ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు- కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ భారీ అప్‌కమింగ్ సినిమా నుంచి ఆమె వైదొలగడం చర్చనీయాంశంగా మారింది.



# కీర్తికి మరో మహానటి పడాల్సిందే..?

సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన కీర్తి సురేష్ ఆఫ్టర్ మ్యారేజ్ కెరీర్ లో కాస్త వెనకపడింది. సినిమాలు సక్సెస్ అవ్వకపోవడం అందుకు ఒక రీజన్ అయితే పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ తీసుకోవడం అనేది కూడా మరో రీజన్ అవుతుంది. పెళ్లి తర్వాత అమ్మడి నుంచి వచ్చిన బేబీ జాన్, అమెజాన్ ప్రైం లో వచ్చిన ఉప్పు కప్పురంబు సినిమాలు నిరాశపరిచాయి. కీర్తి రేంజ్ కి తగిన సినిమాలు కాదనే టాక్ వచ్చింది.కీర్తి సురేష్ ప్రస్తుతం రివాల్వర్ రీటా సినిమా ఆగష్టు 27 రిలీజ్ అన్నారు కానీ అది రిలీజైంది లేదన్నది తెలియదు. అసలేమాత్రం బజ్ లేకుండా సినిమా రిలీజ్ చేసి ఉ ండకపోవచ్చు. ఇదిలా ఉంటే కీర్తి సురేష్ ప్రస్తుతం తెలుగులో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్ధన్ సినిమా చేస్తుంది. అదే కాకుండా వేణు యెల్దండి చేసే ఎల్లమ్మ లో కూడా కీర్తి సురేష్ లీడ్ రోల్ అని టాక్. ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ నటిస్తుందని తెలిస్తే మాత్రం కచ్చితంగా ఆమెకు మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చే ఛాన్స్ దొరికినట్టే. ఆ సినిమాలో సాయి పల్లవి, కీర్తి సురేష్ ఇద్దరిలో ఒకరికి నటించే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. ఐతే ఆ అవకాశాన్ని కీర్తి సురేష్ అందుకుందని టాక్. కీర్తి సురేష్ కెరీర్ లో మహానటి ఒక గొప్ప సినిమా. ఆ సినిమాలో ఆమె అభినయం ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఆ సినిమాతో కీర్తి సురేష్ కెరీర్ లో ఫస్ట్ టైం బెస్ట్ యాక్ట్రెస్ గా నేషనల్ అవార్డ్ సైతం తెచ్చుకుంది. సో మళ్లీ ఆమె కెరీర్ లో మరో మహానటి సినిమా పడాలి. అప్పుడే కీర్తి సురేష్ తిరిగి బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. కీర్తి సురేష్ కూడా అదే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తుంది. కీర్తి సురేష్ లో ఒక కంప్లీట్ యాక్ట్రెస్ ఉంటుంది. అటు ట్రెండీగా కనిపిస్తూనే ఇటు విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఏదైనా రోల్ చేయమన్నా చేస్తుంది. ముఖ్యంగా తన అభినయంతో క్యారెక్టర్ కు 100 శాతం న్యాయం చేస్తుంది. అందుకే కొన్ని కథలకు కొంతమంది ఆర్టిస్టులు మాత్రమే న్యాయం చేస్తారనేలా ఎంపిక జరుగుతుంది. సౌత్ లోనే కాదు బాలీవుడ్ నుంచి కూడా కీర్తి సురేష్ కి మరో ఛాన్స్ వచ్చిందని టాక్. ఆ సినిమాకు సంబందించిన డీటైల్స్ కూడా త్వరలో తెలుస్తాయి.

# కిస్ మూవీ ట్రైలర్ విడుదల

తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కిస్'. 'దాదా' సినిమాతో మంచి హిట్ అందుకున్న కవిన్.. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉ న్నాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో కవిన్.. ప్రేమ, ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనల కారణంగా ప్రేమపై నెగిటివ్ భావాలు ఏర్పడిన అతడి జీవితంలోకి 'ప్రీతి' అనే అమ్మాయి ప్రవేశించిన తర్వాత ఎలాంటి మార్పులు జరిగాయి? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం.ఈ చిత్రం తెలుగు, తమిళంతో పాటు- హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.





# ఏఎన్నార్ 101 జయంతి స్పెషల్

## డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం రీ-రిలీజ్

## థియేటర్లలో ఉచితంగా ప్రదర్శన

దివంగత అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి సందర్భంగా అభిమానులకు ప్రత్యేక బహుమతి సిద్ధమైంది. ఆయన నటించిన సూపర్‌హిట్ క్లాసిక్ చిత్రాలు డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం మళ్లీ పెద్ద తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సినిమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎంపిక చేసిన థియేటర్లలో అది కూడా ఉచిత టిక్కెట్లతో ప్రదర్శించనున్నారు. ఇది నిజంగా అభిమానుల్లో విశేష ఆనందాన్ని కలిగిస్తోంది.

ఈ రెండు ప్రసిద్ధ చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి మళ్లీ రీ-రిలీజ్ అవుతున్నాయి. పెద్ద తెరపై ఏఎన్ఆర్ మాయాజాలాన్ని మళ్లీ ఆస్వాదించే అరుదైన అవకాశం ఇది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు టిక్కెట్లు- బుక్ మై షో లో ఉచిత రిజర్వేషన్ కోసం అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. వీటిలో వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో స్వర్ణ ప్యాలెస్, విజయవాడలో కృష్ణ టాకీస్, అలాగే హైదరాబాద్‌లోని ఒక ప్రసిద్ధ థియేటర్ కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాలను జోడించే అవకాశం ఉందని సమాచారం. ఏఎన్ఆర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఆయన నటన, సిల్వర్ స్క్రీన్‌పై సృష్టించిన మాయాజాలాన్ని అభిమానులు మరోసారి ఆస్వాదించనున్నారు. అభిమానులు తమ తమ నగరాల్లోని థియేటర్లకు వెళ్లి, కుటుంబసభ్యులతో కలిసి ఈ క్లాసిక్ సినిమాలను చూసి ఆనందించాలని పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# దసరా మహోత్సవాలు కరపత్రం ఆవిష్కరణ




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** పూజ్యశ్రీ ప్రతాప్ స్వామిజీ దివ్య ఆశీస్సులతో, ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహించబడనున్నాయని తెలిపారు ఈ మహోత్సవాల్లో భాగంగా 11 రోజులు పాటు అన్నదానం జరుగుతుందని తెలిపారు ఈ మహోత్సవాల ప్రధాన వేదిక:సురభి గోసంరక్షణశాల, సూరావారిపల్లి గ్రామం, రామచంద్రపురం మండలం, తిరుపతి జిల్లా. ఈ మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు రాత్రి 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గోష్ఠి గానాలు మరియు భక్తి ప్రబోధక శ్రేణులు భక్తజనాలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనున్నాయి. అలాగే 2025 అక్టోబర్ 2వ తేదీ గురువారం ఉదయం 11:00 గంటలకు కళ్లెరిపోసే విశిష్టమైన వైభవపూరిత కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. భక్తులు, సాంస్కృతికాభిమానులు, ప్రజలందరూ ఈ ఆధ్యాత్మిక మహోత్సవాల్లో పాల్గొని దివ్యానందం పొందవలసిందిగా ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహ్వానం పలుకుతుంది ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రవీణ్, అడ్వకేట్ యం. లీలాకృష్ణ, హరిరెడ్డి, జేజిరెడ్డి, మురగారెడ్డి పాల్గొన్నారు

# సుంకాల ప్రభావం తగ్గించేందుకు వ్యూహాత్మక చర్యలు

- **రొయ్య రైతులపై అమెరికా సుంకాల ప్రభావం తగ్గించేందుకు వ్యూహాత్మక చర్యలు**
- **ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తికి కేంద్రం స్పందన**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రస్తావించిన విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. అమెరికా విధించిన దిగుమతి సుంకాల కారణంగా రొయ్య రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రం నుండి ఉత్పత్తి అయ్యే రొయ్యలలో దాదాపు 70 శాతం అమెరికాకు ఎగుమతి అవుతుండగా, తిరుపతి జిల్లాలోనే 28 వేల ఎకరాల్లో సుమారు 1.25 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతోందని ఎంపీ కేంద్రానికి వివరించారు. ఈ విషయంపై సమగ్ర పరిశీలన జరిపిన తర్వాత, మెరైన్ ప్రొడక్ట్స్ ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఎంపెడా)తో చర్చించి పలు చర్యలు చేపట్టినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ తెలిపారు. అమెరికా పరస్పర సుంకాల నిర్ణయం నేపథ్యంలో ఆక్వా రైతులు నష్టపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అధిక విలువ కలిగిన సముద్ర జాతుల ఉత్పత్తి వైపు దృష్టి సారించిందని తెలిపారు. ఇందులో సీబాస్, కోబియా, పొంపానో, క్రాబ్, తిలాపియా, గ్రూపర్, బ్లాక్ టైగర్, స్కాంపి వంటి జాతులను ప్రోత్సహిస్తోందన్నారు. తద్వారా ఆక్వాకల్చర్ రైతుల ఆదాయ భద్రతను పెంచి, అమెరికా వంటి ప్రధాన మార్కెట్లలో టారిఫ్‌ల కారణంగా వచ్చే ఆదాయ నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తెలియజేశారు. అంతేకాకుండా, ఎంపెడా ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లను గుర్తించడం తోపాటుగా, ఇప్పటికే ఉన్న మార్కెట్లను విస్తరించే దిశగా కృషి చేస్తోందన్నారు. రైతులకు లాభదాయకమైన ధరలు లభించేలా విదేశీ ప్రదర్శనలు, కొనుగోలు, అమ్మకందారుల సమావేశాలు, వాణిజ్య ప్రతినిధి బృందాల ద్వారా చర్యలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించేందుకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపిందని తెలియ జేశారు. ఆక్వా రైతుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపట్టేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమెరికా సహా పలు దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపి, మార్కెట్ యాక్సెస్ పెంపు, టారిఫ్ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.

# ఏకవీర సేవా ఫౌండేషన్ నిరంతరం కృషి

- **ఏకవీర సేవా ఫౌండేషన్ -నారాయణ సేవా కార్యక్రమం కింద 2000ం సేవల విజయవంతమైన పూర్తి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మనుషుల జీవితంలో అత్యంత కఠినమైన క్షణాల్లో ఒకటి, ప్రియమైన వారిని కోల్పోవడం. అలాంటి దుఃఖ సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం కోసం, నారాయణ సేవ కార్యక్రమం కింద ఏకవీర సేవా ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోంది. మన పరిసర ప్రాంతాల్లోని కుటుంబాలకు, రెండు బాడీ ఫ్రీజర్లు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయి. అంతేకాదు, ఆ ఫ్రీజర్లను ఇంటి వద్దకే ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా కుటుంబాలు అదనపు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడబడుతోంది. ఇప్పటి వరకు 2000 కంటే ఎక్కువ కుటుంబాలు ఈ మానవతా సేవను పొందాయి. ఇది ఎకవీర సేవా ఫౌండేషన్ సమాజానికి అండగా నిలిచే కర్తవ్యభావాన్ని ప్రతిబింబిస్తుంది. కుటుంబం లేని శవాలు (అనాథలు) విషయంలో, పూజ్యశ్రీ ప్రథాప్ స్వామీజీ స్వయంగా ముందుకొచ్చి, అవసరమైన అన్ని కర్మకాండలు నిర్వహిస్తారు. దాంతో, అనాథలకూ గౌరవప్రదమైన, సత్కారమైన అంత్యక్రియలు జరగడమే కాక, సమాజానికి కూడా ఒక మానసిక ప్రశాంతత లభిస్తుంది. అదేవిధంగా, ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలు దహన సంస్కారాల కోసం ఎదుర్కొనే భారాన్ని తగ్గించేందుకు, ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తుంది. దీనివల్ల, పేదరికంలో ఉన్నవారు కూడా తమ సాంప్రదాయాలు, మతపరమైన ఆచారాలు గౌరవంగా నిర్వహించు కోగలుగుతున్నారు. దుఃఖ సమయంలో ఓదార్పు – కష్టకాలంలో చేయూత – మానవత్వానికి అంకితమైన ఈ విలువలతో, ఎకవీర సేవా ఫౌండేషన్ నిరంతరం ముందుకు సాగుతోంది.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు



కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిరక్షణ కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఉదయం కమిషనర్ ప్రారంభించారు. కార్మికులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మూడు థీమ్ లతో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం చెత్త పూడ్చడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తుంటారని, వారికి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో బి. పి, షుగర్, క్యాన్సర్, దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా ఎక్కువగా మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు పంపుతామని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో కార్మికులు అందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితులను రికార్డు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరాల్లో డి.ఎం.అండ్ హెచ్.ఓ. బాలకృష్ణ నాయక్, డి.పి.ఎం.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

## బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగుచెరువు తండాకు .. చెందిన మోతి స్వర్గస్తులయ్యారు..కీ,,, శే,, భర్త టీక్య నాయక్, మోతి బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న బూరుగుల నవీన్ కుమార్ కుటుంబ అవసరాల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో రఘునాయక్, కృపానందం, యేసు-రత్నం, పెద్దల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ అందజేయడం జరిగింది

# మరికల్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 18 :** సేవపక్షం-2025 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన మరికల్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు సేవా పక్షం-2025 కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ అధ్యక్షతన సేవా పక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని స్థానిక మాధవరం రోడ్డులో గల జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రహరీ గోడ పక్కన గల మొక్కల పక్కన ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరచిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూరు తిరుపతి రెడ్డి గారు, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ గారు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె శ్రీరామ్ గారు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి మహేందర్ గారు సీమ శివ, చెన్నయ్య వెంకటేష్, కురుమన్న ల్యాబ్ నర్సింహా, నిఖిల్,రవి, గానేటి రఘు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు ఎల్ఈడి టీవీ వితరణ




**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 18 :** సీసీ కెమెరాల పరిశీలన నిమిత్తం నారాయణపేట రూరల్ పోలీసు స్టేషనుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు గురువారం ఎల్ఈడి టీవీని అందజేశారు.

# రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ



జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 18 :** జిల్లాలోని రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు గురువారం స్థానిక సచివాలయం సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన యూరియా పంపిణీ చేపట్టారు మండలంలోని 12 రైతు సేవా కేంద్రాల్లో 1470 యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు వివరించారు చౌడేపల్లి, చారాల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 125 క్లస్టర్ల లోని 329 రైతు సేవ కేంద్రాలలో 20400 బస్తాలను పంపిణీ చేయడం అయినదని తెలిపారు. ఈనెల 8న 328 రైతు సేవ కేంద్రాలలో45000 బస్తాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. గతంలో 45 వేల హెక్టార్లు పంటకు దాదాపు 14 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడమైనది ప్రస్తుతము దాదాపు 22 వేల హెక్టార్లకు ఇప్పటికే 13 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసామన్నారు ప్రస్తుతము జిల్లాకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు నాలుగవ తరం ఎరువులైన నానో యూరియా 500 మిల్లీలీటర్లు ఒక యూరియా బస్తాకు సమానమని దీని ధర రూ. 225లు మాత్రమే అని తెలిపి ఎరువుల దుకాణాల్లో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని దీనిని వాడడం వలన భూమి నీటి కాలుష్యం నివారించడంతోపాటు నత్రజని మొక్కలు సమర్ధవంతంగా ఉపయోగించుకుంటాయని తెలిపారు రైతులు కొత్తతరం ఎరువులకు అలవాటు పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ఏఈఓ శివ శంకర్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# యువత యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా పని చేయాలి

- డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి....
- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్.....
- స్థానిక ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డి.....



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 18 :** నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలని మరియు నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు తెలిపారు. గురువారం ఉదయం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థి సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థులతో విద్యార్థి మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఈ అలవాటు వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పోరాడాలని పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని, తల్లిదండ్రుల తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ గంజాయి వంటి వాటికి దూరంగా ఉండి నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ గారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై కఠినంగా పనిచేస్తుందని, చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల్లో చైతన్యం కలిగించడమే ముఖ్య లక్ష్యం అని, ఇలాంటి విద్యార్థి ర్యాలీలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని పేర్కొన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇది కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు మీ కుటుంబాన్ని మీ కలలను కూడా నాశనం చేస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు అందరు పాటుపడాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ అవగాహన కోసం విద్యార్థులు డ్రగ్స్ మానుకోవడం పై రూపొందించిన పోస్టర్లు ప్లకార్డులు నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎక్సైజ్ సీఐ ఎస్ఐ రాముడు, ఎక్సైజ్ ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థి సేన ఆర్గనైజేషన్ వారు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగు భవిష్యత్తు బాగు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** రైతు పామ్ ఆయిల్ సాగు చేస్తే భవిష్యత్తు బాగుంటుందని పామ్ ఆయిల్ కంపెనీ సీఈఓ ఆశీష్ గోయంక అన్నారు మండలంలోని గంగిరెడ్డి పల్లె రైతు భరోసా కేంద్రం లో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించేందుకు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సు కు కంపెనీ సీఈవో ఆశిష్ గోయంక ,ఆ సంస్థహెడ్ కిలారీ శ్రీనివాస్ ,జి.మ్ విజయప్రసాద్ , జోనల్ హెడ్ వెంకట మురళీ హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో భాగం గా సిఈఓ మాట్లాడుతూ ఇది మొదటి సారి అయినప్పటికీ ఈ ప్రాంతంలో రైతులు ఈ పంటను చాలా బాగా సాగు చేస్తున్నారని తెలిపారు భవిష్యత్తు లో ఇలాగే పామ్ ఆయిల్ సాగు విస్తరణ పెరిగినట్లు ఐతే వారి రాబోయేలా కాలం నాటి ప్రణాళికలు అన్నీ జరుగుతాయని తెలిపారు అదే విధంగా ఈ సదస్సులో పాల్గొన్న రైతుల ప్రశ్న లకు సమాధానాలు సరళీకృత ధోరణి లో అందించారు వాటి లో ముఖ్యమైనది పంట కాపు కి వచ్చాక ఇది కొనుగోలు చేయడానికి హామీ కానీ ఫ్యాక్టరీ లాంటివి కావాలని రైతులు అడిగిన వెంటనే ఆయన స్పందిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ ప్రాతిపదికన పామ్ ఎన్ ఎం ఈఓఓపి అనే పథకం ద్వారా పామ్ ఆయిల్ సాగు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు రైతుల లో ప్రోత్సాహనికి ఈ పంట విస్తరణ లో భాగం గా చిత్తూరు తిరుపతి జిల్లా లో కొత్త మండలాలను ప్రవేశపెట్టారని విస్తరణ పెరగడం ద్వారా పంట కాపు పెరిగి దిగుమతి బిల్లు లు తగ్గి నికర ఆదాయం కలుగుతుంది అని తెలియపరిచారు ఈ సంవత్సరం నెల్లూరు లో నీ మిల్లు కి 10,000 టన్నులకు సరిపడ గెలల సేకరణ జరిగింది అని ఆది 15,000 టన్నుల కి చేరినట్లు ఐతే మరో ఒకటి రెండు సంవత్సరాల లో ఇక్కడే క్రషింగ్ ప్రారంభానికి ఏర్పాటు చేస్తాం అని దీని పై ఎలాంటి బిన్నాభిరాయలు పెట్టుకొనే పని లేదు అని రాబోయే దశాబ్ద కాలం లో ఆయిల్ పామే దేశ భవిష్యత్తు అవుతుందని రైతులు ఎప్పుడూ దూరదృష్టి తో ఆలోచించాల్సిన ఎంతగానో ఉందని ఈ పంట విస్తరణ కోసం నేను ఎలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి అయినా సిద్ధం అని రైతుల హర్షధ్వానాల మధ్య సభాముఖం గా వారు తెలియపరిచారు అలాగే ఇక పై రైతులకు రాయితీ పై ఎరువులు ఇచ్చే సదుపాయం కూడా కలిపిస్తాను అని ఇది ప్రభుత్వం జోలికి తీసుకెళ్తా అని వారు తెలిపారు ఆ కంపెనీ జనరల్ మానేజర్ మాట్లాడుతూ ఈ కంపెనీలో 7 రాష్ట్రాల లో వారి కార్యకలాపాలు కొనసాగిస్తుంది అని ఇతర వాటిలా ఇది రైతులు వెన్ను చూపించే పరిస్థితి ఉండబోదు అని భరోసా ఇచ్చారు పామ్ ఆయిల్ యొక్క సాగు నీ 30 సంవత్సరాలు కొనసాగించి ప్రస్తుతం కొరత నీ తీర్చలేము అని తెలిపారు కవి దీని సాగు రైతు కి కాకుండా దేశానికి కూడా హితం చేస్తుంది అని వారు తెలిపారు. అధికారుల సమాచారం ప్రకారం, ఐ ఐ ఓ పి ఆర్ ఆధ్వర్యంలో తిరుపతి చిత్తూరు జిల్లాలో నిర్వహించిన సర్వేలో చిత్తూరు తిరుపతి జిల్లాలో 9 మండలాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని గుర్తించారు. ఈ పంట ప్రకృతి విపత్తుల ప్రభావానికి లోనయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గత సంవత్సరం తిరుపతి చిత్తూరు జిల్లాలో 300 హెక్టార్ల పైగా రైతులు ఆయిల్ పామ్ సాగు ప్రారంభించారు కొన్ని ప్రాంతాల్లో పుష్పాల దశ కూడా మొదలైంది ఆయిల్ పామ్ సాగులో నష్టం తక్కువ, ఆదాయం స్థిరంగా ఉండే పంటగా ఇది కొనసాగుతుందని, రైతులు ఎలాంటి సందేహం లేకుండా దీన్ని తమ పొలాల్లో నాటవచ్చు అని ఈ పంట రైతులకు చానా లాభదాయకంగా ఉంటుందని ఇది చాలా సులువైన పంట అని వారు తెలిపారు. ఈ సదస్సు లో ప్రభుత్వ హార్టికల్చర్ ఆఫీసర్ శివ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఇచ్చే రాయితీలను రైతులకు తెలుపుతూ ఇలా ప్రసంగించారు ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు రూ.29,000 విలువైన 143 మొక్కలను వందశాతం రాయితీపై ఉచితంగా అందజేస్తున్నారు అని అంతేకాకుండా, అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ.5,250 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొత్తం రూ.21,000 రాయితీ ఇవ్వబడుతోంది అదనంగా, చాప్ కట్టర్, వర్మీ కంపోస్టు యూనిట్‌లు, వైర్ మెష్‌పై 50 శాతం రాయితీ, అలాగే డ్రిప్ ఇరిగేషన్‌పై 90 శాతం సబ్సిడీ (10 ఎకరాల లోపు రైతులకు) అందుబాటులో ఉంది. చిన్న ట్రాక్టర్లపై కూడా రైతులు రాయితీ పొందవచ్చు అంతర పంటల సాగు ద్వారా తక్కువ సమయంలో ఆదాయం లభిస్తుంది, అలాగే పామ్ ఆయిల్ పంట ద్వారా నికర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది అలాగే ఇప్పటికే చానా వరకు రాయితీ లని రైతులకు అందిస్తున్నాం అని తెలిపారు కలుపు సమస్య ను ఎదురుకోవడని ఏదైనా పరిహారం అడగగా ఈ కంపెనీ %+వీ% శ్రీ విజయప్రసాద్ గారు దీనికి కలుపు సమస్య కేవలం 3 సంవర్చారల మాత్రమే ఉంటుంది అని ఆ తర్వాత అలాంటి సమస్య ఉండదు అని కానీ రసాయనం గా గ్యుపోసిలేట్ అమ్మోనియా అనే మందు ను వాడుకోవచ్చు అని త్వరలో నీ ఈ కంపెనీ యొక్క ఎరువుల గోడౌన్ ను ఏర్పాటు చేయబోతున్నాం అని పామ్ ఆయిల్ లో వాడే ఎలాంటి ఎరువులను అయినా మందులు అయినా అక్కడ లభ్యం అవుతాయని చెప్పారు ,ఇంకా ఎలుకల గురించి భయపడే పనే లేదు అని ఆయిల్ పామ్ మొక్క కి ఒక మెష్ నీ చుట్టి నాటుకోవచ్చు అని అవి కూడా త్వరలో లభ్యం అవుతాయి అని దీని పై ప్రభుత్వం వారు రాయితీ కూడా ఇస్తుంది అని చెప్పారు కొమ్ము పెరుగు కి తుమ్మ చెట్లు ,వేపచెట్టు కానీ ఎక్కువ గా పెరుగుతుంది అని మొక్క ఇది సోకిన మొక్క కి భయపడే పని లేదు అని దేనికి విరుగుడు గా ఇసుక మొగలు వెయ్యడం ద్వారా లేదా ఇది సోకక ముందే నాప్తాల్లైన్ గుండు లు లేదా ఫోర్టల్ గుళికలు వాడకం ద్వారా చెయ్యచు అని చెప్పారు ఈ పద్ధతులు పాటిస్తే చాలు అని వారు బదులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొన్నారు

# జగిత్యాల లో ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ పక్వాడ్ శిక్షణ కార్యక్రమం మహిళా శిషు సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా, శిషు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల సిడిపిఓ మమతా గురువారం జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పడాయి బి కార్యక్రమం గురించి అవగాహనా శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మొదటి రోజు ఫ్రీ స్కూల్ మెటీరియల్ తయారు చేయడంతో పాటు అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు పోషణ్, మూడవ రోజు పోషణ్ బి పడాయి బి గూర్చి ట్రైనింగ్ ఇచ్చారు.కార్యక్రమంలో సూపర్ వైజర్లు కవితారాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# చలో మేడికల్ కాలేజ్ కార్య క్రమాన్ని విజయవంతం చేయండి

కళ్యాణ్ భరత్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చలో మెడికల్ కళాశాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా సూచనతో చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి లో నిర్వహిం చబడునన్నారు కావున విద్యార్థి, యువజన విభాగ నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# కల్యాణ వెంకన్నకు వేడుకగా పవిత్రాల సమర్పణ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక పవిత్రోత్సవాల్లో మూడో రోజు పవిత్రాల సమర్పణ వేడుకగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకం, ధూపదీప నైవేద్యాలు పూర్తిచేశారు. అనంతరం వేదపండితులు యాగశాల నుంచి పట్టు పవిత్రాలను మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ఆలయంలోకి తీసుకువెళ్లి మూలమూర్తి మెడలో సమర్పించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, మలయప్ప స్వామిలకు, పరివార దేవతా మూర్తులకు, ధ్వజస్తంభానికి, ఆంజనేయస్వామివారికి, ఆలయం వెలుపల వున్న మహాగణపతి, మహాలక్ష్మీ అమ్మవార్లకు సమర్పించారు. పవిత్ర మాలల సమర్పణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, ఆయన సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మంజుల దంపతులతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం సేవను కన్నులపండువుగా నిర్వహించారు. నేడు పవిత్ర వితరణ పవిత్రోత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం చతుష్టానార్చన, మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జన, స్నపనతిరుమంజనం, పవిత్రవితరణ, చక్రస్నానం సాయంత్రం వీధి ఉత్సవంతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి.

# 20న అపోలోపెక్స్ - 2025 స్టాంప్ ఎక్స్‌పో

**అరుదైన స్టాంపుల ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు**

- **విద్యార్థులు, ఫిలాటెలీ అభిమానులకు ఆహ్వానంః డా. కీర్తన**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు: చిత్తూరు మురకంబట్టులోని ది అపోలో యూనివర్శిటీ ఈ నెల 20వ తేదీ శనివారం ప్రత్యేకంగా "అపోలోపెక్స్ %-% 2025" స్టాంప్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఫిలాటెలీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. కీర్తన థాంకాచన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ప్రదర్శనలో 60 ఫ్రేముల విలువైన స్టాంపుల కలెక్షన్లను ప్రదర్శించనున్నారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అరుదైన మరియు రేర్ స్టాంపులు, అవార్డు గెలుచుకున్న ప్రత్యేక కలెక్షన్లు, అరుదైన లేఖల కవర్లు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణలు కానున్నాయి. మణిపాల్ ఫిలాటెలిక్ %ఽ% న్యూమిస్మాటిక్ క్లబ్, ఇండియన్ పోస్టల్ శాఖతో సంయుక్తంగా అపోలో యూనివర్శిటీ ఫిలాటెలీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎక్స్‌పో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు యూనివర్శిటీ క్యాంపస్‌లోని డా. ప్రభాత్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరుగనుంది. అరుదైన స్టాంపుల చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యత, వాటి అసాధారణ విలువను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు విద్యార్థుల్లో ఫిలాటెలీ (స్టాంపుల సేకరణ)పై ఆసక్తి పెంచడం, చరిత్ర-సంస్కృతి అవగాహన పెంపొందించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం అని కీర్తన తెలిపారు. ఈ అరుదైన అవకాశం విద్యార్థులకు దేశీయ, అంతర్జాతీయ చరిత్రను దగ్గరగా తెలుసుకునే వీలును కల్పిస్తుందని, స్టాంపుల సేకరణను ప్రేరేపించే ఈ ప్రదర్శనను తప్పకుండా సందర్శించి ప్రత్యక్ష అనుభూతి పొందాలని ఆమె కోరారు.

# ట్విట్టర్ టిల్లు..! ముందు నీ ఇంటిని పార్టీని చక్కబెట్టుకో!!



- **కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్**
- **మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో... ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు**
- **జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్**

**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 18:** "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళ్ళు ప్రతి సంవత్సరం కట్టివుంటే, వది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కొర్రల్లో విషం పెట్టుకున్నట్లే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ళు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**నారాయణపేట డీస్పీ ఎన్. లింగయ్య**




**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 18 :** గురువారం రోజు నారాయణపేట, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డీస్పీ. ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా డీస్పీ మాట్లాడుతూ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సైదులు, బాలరాజు, విజయ్ కుమార్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర దినోత్సవం



- **మండలంలోని వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర దినోత్సవము**

**నేటి సాక్షి, వెదురుకుప్పం :** రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. బి. అన్నపూర్ణ శారద అధ్యక్షత వహించారు. వాతావరణంలోని స్ట్రాటోస్పియర్ లో ఉన్న ఓజోన్ పొర సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలను శోషించుకోవడం ద్వారా భూమిపై ఉన్న జీవరాశులను రక్షిస్తున్నదని ఆమె అన్నారు. అయితే, ఈ పొర అనేక కారణాల వలన క్షీణిస్తున్నదని, దీనివలన సూర్య కాంతి లోని అతినీలలోహిత కిరణాలు భూమి పైనున్న జీవరాశులపై నేరుగా పడి అనేక రుగ్మతలకు కారణమవుతున్నదని అన్నారు. ఈ విషయంపై విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. వి. ప్రభాకర రావు మాట్లాడుతూ, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్ల లలో క్లోరో ఫ్లోరో కార్బన్లతో తయారుచేసిన ద్రవాలను వాడడం వలన ఈ ద్రవాలు ఆవిరై వాతావరణం లోనికి ప్రవేశించి ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్నాయి అన్నారు. అదేవిధంగా హా లోన్స్, నైట్రోజన్ ఆక్సైడ్లు, మిథైల్ క్లోరోఫామ్ మొదలగు పదార్థాలు కూడా ఓజోన్ పొరను క్షీణింప చేస్తాయని ఆయన అన్నారు. 1987 నుండి శాస్త్రవేత్తలు చేసిన హెచ్చరికలతో క్లోరో ఫ్లోరో కార్బన్ల వాడకం క్రమంగా తగ్గించి, దాని శుభ ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న లత గారు మాట్లాడుతూ అతినీలలోహిత కిరణాల ప్రభావంతో చర్మ క్యాన్సర్లు, కంటి చూపు తగ్గడం వంటి ప్రభావాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు నిరూపించారని అన్నారు. బోటనీ విభాగం అధిపతి డా. భక్తు మాట్లాడుతూ అతినీల లోహిత కిరణాలు పంటల దిగుబడిపై కూడా ప్రభావం చూపిస్తున్నదని, మొక్కలు జంతువులలో జన్యు పరివర్తనలు జరిగి అనేక వ్యాధులకు కారణమవుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రసంగించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పొర క్షీణతపై ఆన్లైన్ క్విజ్ నిర్వహించి విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం చివర్లో ఓజోన్ పొర క్షీణతపై వీడియో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డా. పి. వెంకటేశు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025



## నాణ్యమైన విత్తనము రైతన్నకు ఆపన్న హస్తం



**నేటి సాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి, విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం QSEV అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా , గురువారం కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం, గుండ్లపల్లి గ్రామంలో వరి JGL - 24423) క్షేత్రాలను పరిశీలించి, బెరుకులు తీసివేయాలి అని సూచించారు. పైరు లో కొద్దిగా ఆకుముడత ను గమనించడం జరిగింది, ఆకుముడత నివారణ కొరకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2g ఒక లీ నీటికి చొప్పున పిచికారీ చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్, శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తి, రైతులు చాడ లక్ష్మా రెడ్డి, పంబాల అనిల్ మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలపై అవగాహన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 18 :** పోషణ మాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు పోషణ మాసోత్సవాలు జరుగుతున్నాయని ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి అన్నారు ఈ మాసోత్సవాల సందర్భంగా చౌడేపల్లి 3 అంగన్వాడి సెంటర్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల లో అనీమియా, లోప పోషణ నివారించవచ్చు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎర్ర రక్త కణాలు ఎక్కువగా ఉంటాయన్నారు అందువలన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు చిన్న పిల్లలలో లోప పోషణ నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం పోషక విలువలను గురించి వివరించారు ఈ కార్య క్రమంలో ఏసీ డిపిఓ సుజాత, సూపర్వైజర్ సులోచన, రాధ, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టెక్స్టైల్ ఫీల్డ్ విజిట్



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి:** మోడల్ స్కూల్ పెగడపల్లి నందు ఈరోజు apparel వొకేషనల్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా ఏడు మోటల పల్లెలోని SRR textiles industries ను విజిట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా క్లాత్ ఏ విధంగా తయారవుతుందో విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసు కోవడం జరిగింది. ఒకేషనల్ టీచర్స్, ఇందులో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
16 సెప్టెంబర్2025

# కరువు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించాలి




## ఎస్ టి యు డిమాండ్

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబర్ 18 :** కరువు పత్యం మద్యంతర మృతి ప్రకటించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆధ్వర్యంలో మండలం లోని చౌడేపల్లి, పుదీపట్ల, పరికిదొన, కాటిపేరి, మర్రిమాకులపల్లి, మేకల చిన్న పల్లి, దాదేపల్లి తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ టి యు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లను మంజూరు చేయాలని,12 పి ఆర్ సి మిషన్కు చైర్ పర్సన్ ను నియమించాలని ఆలస్యమైతే మధ్యంతర భృతి( ఐ ఆర్ ) 30 శాతం మంజూరు చేయాలని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ మంజూరు చేయాలని, సంపాదిత సెలవు కు ఇవ్వవలసిన నగదు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు లింగమూర్తి యాదవ్ మాట్లాడుతూ దసరా పండుగ కానుకగా పెండింగ్ లో ఉన్న డిఏలు మంజూరు చేయాలని అలా చేయని పక్షంలో అక్టోబర్ 7వ తేదీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో విజయవాడలో పెద్ద ఎత్తున అన్ని జిల్లాల నుండి ఉపాధ్యాయులు హాజరై ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు చేసి సీనియర్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్ టి. రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, శంకర్ నాయక్ , నాగ మునికృష్ణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం

- కేంద్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్
- శ్రీశైలం అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్డుకు సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం....హర్షం వ్యక్తం చేసిన శ్రీరాములు అందెల

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి, గంగాపురం కిషన్ రెడ్డికి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.



# గురుకులాల్లో వసతులు కల్పించాలి

- ఒడ్డెలింగాపూర్ చేరిన విశారదన్ మహరాజ్ రథయాత్ర
- గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన

**నేటిసాక్షి, రాయికల్ :** ప్రభుత్వ ఆస్పత్రులు, గురుకుల పాఠశాలల్లో కనీస వసతులను కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి హక్కుల, రాజ్యాధికార సాధన జెఎసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారధన్ మహరాజ్ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామానికి మా భూమి రథయాత్ర గురువారం చేరింది. ఈ రథయాత్రకు ప్రజలు స్వాగతం పలికారు. ఆనంతరం విశారదన్ మహరాజ్ స్థానిక ఎస్టీ బాలికల మినీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గురుకులంలో తరగతి గదులు వర్షానికి కురుస్తున్నాయని చెప్పారు. గదుల్లో సరైన వెంటిలేషన్ లేక చీకటి గదుల్లో చదివే పరిస్థితి బాలికలకు ఏర్పడిందన్నారు. ఆస్పత్రిలో కనీస వసతులు లేవని పేదలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కన్వీనర్ మనాల కిషన్, జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్, నాయకులుశ్రీనివాస్, శివ, ఆశ్రఫ్, స్వామి, రామ్, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేద్రం లో ఈ వీ ఏం గోడౌన్ లను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నందున పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. ముందుగా పోలీస్ వారి చే గౌరవ వందనం స్వీకరించారు .అనంతరము జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వారితో మాట్లాడారు. బి ఎల్ ఓ ల పేర్లు ఇచ్చారా?, ఓటరు జాబితా పూర్తి అయినదా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హోలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన పాండురంగారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అని కి చెందిన పాండు రంగారెడ్డి మాట్లాడుతూ....చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం,అందర్ని చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి, చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం

### నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాజీ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :**పెగడపల్లి మండలం లో “నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం” లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు సుమలత, రామకృష్ణ ఐతుపల్లిలోని వరి పంటలను సందర్శించడం జరిగింది. అదేవిదంగా వరి నాటినప్పటి నుండి కొతకోసేవరకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు మరియు సూచనలు చేయడం జరిగింది. ఇందులో MAO Srikanth, AEO పవన్, సరోజినీ మరియు రైతు మల్లేశం పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# సేవ పక్షం కార్యక్రమం లో స్వచ్ఛభారత్

- రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి
- షాద్నగర్ తాలూకా స్వచ్ఛభారత్ కన్వీనర్ పసుల నర్సింహా యాదవ్



**నేటి సాక్షి ప్రతినిధి కేశంపేట్ సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:- నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, మొదటి రోజు రక్తదాన శిబిరం,రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాం. మన పరిసర ప్రాంతాలు చెత్తాచెదారంతో కలిసితమై అనారోగ్యాల పాలవు తున్నప్పటికీ మనం పట్టించుకోవడం లేదు. అందులో భాగంగానే స్వచ్ఛ గ్రామం నుండి స్వచ్ఛ దేశం వరకు ప్రయాణం సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక సంస్థల కన్వీనర్ కంచుకోట మహేష్,మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి,వీరేందర్ నాయక్,బాయి గడ్డ ఐలయ్య,పవన్ కుమార్ రెడ్డి,దాసరి మహేష్,జైపాల్ రెడ్డి,పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ...!



- వినియోగించని వస్తువులో నీటి నిల్వ ఉండరాదు
- వైద్యులు డాక్టర్ వొడ్నాల రజిత

**నేటిసాక్షి, రాయికల్:** వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా ఆయిల్ బాల్స్ తో దోమలను నివారించవచ్చని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వొడ్నాల రజిత అన్నారు. గురువారం రాయికల్ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ కుంట, వీరాపూర్ క్లబ్ రోడ్డు లోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మురుగు కాల్వలు, చెరువులు, కుంటల్లో నీరు చేరిందని మురుగునీరు ఉ ఒడడం వల్ల దోమలు వాటిని ఆవాసంగా మలుచు కోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, వినియోగించని వస్తువులలో నీరు నిల్వ ఉ ఒడకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దోమల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రత్యేకంగా ఊక, ఇంజన్ ఆయిల్‌తో ఆయిల్‌బాల్‌లు తయారు చేసి నిల్వ ఉన్న నీటిలో వదిలి వేయడం వల్ల లార్వా దశలోనే వాటి నుంచి వెలువడే నూనె నీటి ఉపరితలంపై ఒక పొరలా ఏర్పడి దోమ లార్వాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందని అన్నారు. తద్వారా దోమలు పెరగడం ఆగిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల వ్యాప్తిని నియంత్రిం చవచ్చని సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ తయారుచేసి నీటి కుంటలో వదిలిన యువ చైతన్య యూత్ సభ్యులను వైద్యులు,అధికారులు,పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ సభ్యులు వాసం రవికాంత్, పుర్రె శ్రీధర్,మచ్చ శేఖర్, వాసం రాజేందర్, మోసరపు సంతోష్, రాంచంద్రం, కొండవత్తిని శ్రీధర్, తుంపేట రాజేష్, రాంబాబు, నాయిని మహేష్, రమణ, చిలివేరి దేవరాజం,కడార్ల శ్రీనివాస్,సామల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

- బీజేపీ నేతల ఆధ్వర్యంలో శుభ్రత చర్యలు
- వెంకటేష్ గుప్తా, మహేందర్ రెడ్డి నేతృత్వంలో స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి కొత్తూర్ సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో సేవా పక్వాడ్‌లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కొత్తూరు మండల ఇంచార్జ్ కక్కునూరి వెంకటేష్ గుప్తా,మండల అధ్యక్షులు అత్తాపూర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సిద్దాపూర్ గ్రామంలో చౌరస్తా, దేవాలయాలు, పాఠశాల ప్రాంగణాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేప ట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కో- కన్వీనర్ పసుపుల ప్రశాంత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని అన్నారు. శుభ్రతలోనే భక్తి ఉందని గుర్తు చేస్తూ ప్రతి పౌరుడు వ్యక్తిగత బాధ్యతతో స్వచ్ఛత పట్ల కట్టుబడి ఉండాలని,గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు రోగాలు దూరమవ ుతాయని, ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హరికృష్ణాచారి, గన్నోజు శ్రీధర్ ఆచారి, బైరమోని నరసింహ, జి.కొండల చారి, శివ నాయక్, గుండె మోని మల్లేష్, హనుమంత్, వంశి చారి, జైపాల్, శ్రీకాంత్, అనిల్,వినోద్, ప్రమోద్, రమేష్, మహేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



- రాయికల్లో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో మేదరి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భరతమాత విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు మేదరులు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ నాగార్జున కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ప్రకృతిలో లభించే వెదురుతో చాటలు, గంపలు,విసనకర్రలు, చిబ్బులు గృహోపకరమైన వస్తువులను అందంగా తయారు చేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మేదరులు(మహేంద్రులు) ఎస్సీ,ఎస్టీ జాబితాలో కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో బీసీ -ఏ జాబితాలో కొనసాగుతున్నామని దీనివల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో చాలా నష్టపోతున్నామని, ఎస్టీ జాబితాలో చేర్చి మహేంద్రుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ అసైన్డ్ భూములలో వెదురు మొక్కలను పెంచి దాని ఫలాలను మహేంద్ర కులస్తులకు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మహేంద్ర కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 20 గుంటల ప్రభుత్వ భూమి మంజూరు చేయాలని, మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహేంద్ర కులస్తులకు శిక్షణ ఇప్పించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు. వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన మహేంద్ర కులస్తులకు మేదర పింఛన్ మంజూరు చేయాలన్నారు. గడ్డి జాతికి చెందిన వెదురును ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మేదర సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్, రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్, పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీనర్సయ్య, రాజేశం, చంద నర్సయ్య, ఆశాలు, మల్లయ్య, ప్రతాప్, కనికరం స్వామి, సాయిలు, రాజేశం, శేగంటి శేఖర్, గోపి, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి ధ్యానమహాయజ్ఞం

**పాల్గొన్నశ్రీ శక్తి పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరుగుతున్న ప్రపంచ శాంతి మహా యజ్ఞం కార్యక్రమంలో పూజ్య శ్రీ మాతాజీ రమ్యానంద భారతీ స్వామిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్యాన మార్గం అనేది తరతరాలుగా, యుగయుగాలుగా మన ధర్మాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని, మానవాళిని రక్షిస్తున్న వరం అని తెలిపారు. దేవతలు, ఋషులు, మునులు కూడా ధ్యాన మార్గాన్ని అనుసరించారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా దేవతలని మన మనసులో నిలుపుకొని ధ్యాన మార్గాన్ని అవలంబించినట్లయితే దేవతలు మనకు సాక్షాత్కరిస్తారు అని తెలియజేశారు. పూజ్యశ్రీ మాతాజీ వారి అనుగ్రహ భాష్యం వినడం కొరకు వారిని దర్శించుకోవడం కొరకు దేశ విదేశాల నుండి 2500 మంది పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లే దారి సమస్యను పరిశీలించిన జెసి శుభం బన్సల్.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని సవాయి కాలువ రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలు రైతుల పొలాలకు వెళ్లే దారి సమస్యను తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గురువారం పరిశీలించారు. బ్రాహ్మణ కాలవ గ్రామానికి చెందిన రావిళ్ళ విజయ నాయుడు మరి కొంతమంది రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేదని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్, ఆర్ సి పురం తహశీల్దార్ యు మధుసూదన్ రావు, సర్వేయర్ తరుణ్, వీఆర్వో నరసింహులులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫిర్యాదుదారుల పొలాలకు వెళ్లేందుకు ముందున్న భూమి సెటిల్మెంట్ భూమిగా సర్వే అధికారులు గుర్తించారు. దీంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ప్రక్కనున్న కాలువ పరంబోకు స్థలములో దారి ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో రైతులు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక.



**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలోరాయికల్ మండలం అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మనోజ్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. దాంతో ఈ నెల 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయమ ఉపాధ్యాయులు క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. మనోజ్ తొమ్మిదవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోఉపాధ్యాయులు పోరండ్ల కిరణ్ , ఇతర ఉపాధ్యాయులు అభినందించారు..

# అదనపు కలెక్టర్ కు చిరు సన్మానం



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల బదిలీపై బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్‌కు గురువారం చిరు సన్మానం లభించింది. జగిత్యాల కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాజా గౌడ్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో విశిష్ట స్థానాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళీధర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ఇబ్రహీంపట్నంలో కలెక్టర్ విస్తృత పర్యటన



- ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి
- పోషకాహారంపై ప్రత్యేక దృష్టి - కలెక్టర్ ఆదేశాలు
- గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్, తిమ్మాపూర్ తాండా ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్ వంటగది, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యత, వేగం, పారదర్శకత అంశాలపై అధికారులకు కఠిన సూచనలు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ యామాపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు పొందాలని సూచించారు. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తున్నా, రవాణా మరియు కూలీల ఖర్చులు లబ్ధిదారులే భరించాల్సి ఉంటుందని తెలిపారు. అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## అంగన్వాడీల్లో పోషకాహారంపై దృష్టి

యామాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న ఆహార నాణ్యతను సమగ్రంగా తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశిస్తూ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు.

తరువాత ప్రైమరీ స్కూల్ వంటగది నిర్మాణ పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యత లోపించకుండా, సమయానికి పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పోషకాహారం అందించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా గుర్తు చేశారు.

## గ్రామ పంచాయతీ భవన పనులపై సూచనలు

తిమ్మాపూర్ తాండాలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, గుత్తేదారులతో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందేలా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఈపిఆర్ఓ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన గన్నేరువరం మండలం ఉపాధ్యాయురాలు




**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** జిల్లాస్థాయిలో నిర్వహించిన టి.ఎల్.ఎమ్ మేలా లో గన్నేరువరం మండలానికి చెందిన ఉపాధ్యాయులు పదిమంది పాల్గొన్నారు. అందులోనుండి తెలుగులో గునుకులకొండాపూర్ లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సమత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానము పొంది రాష్ట్రస్థాయిలో జరిగే పోటీకి ఎంపికయ్యారు అదేవిధంగా జిల్లాస్థాయిలో ఇంగ్లీషులో గునుకుల కొండాపూర్ పాఠశాలలోని శ్రీమతి ఎస్ శ్రీలత గారు రెండో స్థానంలో నిలిచారు వారిద్దరికీ మండల విద్యాశాఖ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లుగా మండల విద్యాధికారి శ్రీ రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# సేవా పక్షం 2025 కార్యక్రమంలో..



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో గన్నేరువరం మండల కాసింపేట్ గ్రామం మానసా దేవి ఆలయ ప్రాంగణంలో పలుచోట్లో చెత్త మరియు రోడ్స్ డాంబర్ రోడ్స్ పై చేత తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖయఅతిథిగా సేవా పక్షం గన్నేరువరం మండల కన్వీనర్ ఏలేటి చంద్రా రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ బిజెపి నాయకులు మచ్చ బాల్రాజ్ ఏలేటి శేఖర్ రెడ్డి పుల్లెల జగన్మోహన్ దనవేని ప్రశాంత్ కూన లక్ష్మణ్ జాడిగాపు వినయ్ కలపెల్లి మల్లయ్య పురం శెట్టి మంజుల కాళ్ల పెల్లి గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం అధ్యక్షురాలిగా జయమ్మ


## డైరెక్టర్ నాగుల సత్యనారాయణ సన్మానం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన చెన్రెడ్డి జయమ్మ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ పాల్గొని, అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మ కి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి, అవసరమైన యూరియా సరఫరా మరియు ఋణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.అదనంగా,గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమయానుసారంగా చర్యలు తీసుకుంటామని,పి.ఎ.సి.ఎస్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాగుల సత్యనారాయణ పేర్కొన్నారు

# ప్రజాపాలన లేక ప్రజల ప్రాణాలతో చెలగాటమా...?

## ములుగు బిఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**నేటిసాక్షి/మంగపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని ములుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అత్యవసర శస్త్ర చికిత్సలు వాయిదా పడుతున్నాయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు ఇది ప్రజా పాలన? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా?” అని జంపన్న మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగాకూడదని జంపన్న హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు అని భూక్యా జంపన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# మల్లూరు గుట్టకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలి



- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత
- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో హేమచల మల్లూరు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి గుట్ట ఆలయా దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో యాదాద్రిగా పేరుగాంచిన అత్యంత ప్రాధాన్యత కలిగిన అతి పురాతనమైన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి దర్శనార్థం దూర ప్రాంతాల నుండి భక్తులు వేళల్లో సంఖ్యల్లో వస్తుంటారు. వృద్ధులు వికలాంగులు స్వామివారిని దర్శించుకోలేక దిగాలు పడుతున్నారు స్వామి వారి దర్శనానికి అనుకూలంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది అని లక్ష్మణ్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ వేల్పురి సత్యనారాయణ రావు ఎర్రబెల్లి గోపాలరావు ముడతనపల్లి మోహన్ పాలెం శ్రీనివాస్ రెడ్డి లింగాల రమణా రెడ్డి భద్రయ్య పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

## మండల అధ్యక్షుడు టీ.యాదిష్ ఆధ్వర్యంలో వీరేందర్ గౌడ్ సన్మాన కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బిజెపి మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్ ని బిజెపి మండల అధ్యక్షులు టీ.యాదిష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అయిల్లా యాదయ్య గౌడ్,దేశ్య నాయక్,ఉపేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు టీ.యాదిష్ మాట్లాడుతూ:-వీరేందర్ గౌడ్ పార్టీకి అందిస్తున్న విశేష సేవలు ప్రశం సనీయమైనవి.రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుంది. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో బిజెపి మరింత బలంగా ఎదగడానికి ఆయన కృషి చేస్తారు అని పేర్కొన్నారు.జిల్లా నాయకులు కూడా మాట్లాడుతూ వీరేందర్ గౌడ్ నియామకం ప్రతి కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపింది.ఆయన మార్గద ర్శకత్వంలో పార్టీని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తాం అని తెలిపారు.తుళ్ళ వీరేందర్ గౌడ్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యకర్తల సహకారం తోనే పార్టీ విజయాలు సాధ్యమవుతాయి.ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు

# రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలి

- మిర్యాలగూడ రైతులకు అభివృద్ధికి సీఎంకు రూ.2 కోట్ల చెక్కు అందజేసిన : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని రైతులకు సంక్షేమం కోసం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రూ. 2 కోట్లల చెక్కును కుటుంబసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ రూ. 2 కోట్లను మిర్యాలగూడ నియోజకవర్గం లోని రైతుల కోసం ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితం గా అందజేయాలని కోరారు. ఇటీవల ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగిన నేపథ్యంలో మిర్యాలగూడ లో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భావించారు. కాని రిసెప్షన్ ను రద్దు చేసుకొని, ఆ డబ్బును తన నియోజకవర్గ రైతుల కోసం ఖర్చు చేయడానికి ముందుకు వొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# మధ్యలో ఆగిపోయిన పాఠశాల భవనం పూర్తి చేయండి

- కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ బిజెపి నాయకులు రామకృష్ణారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి నేత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఓపెన్ సవాల్ విసిరారు! బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నరేంద్ర మోడీ జన్మదిన ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంటే కడుపు మంటతో కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాలు దేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం కడుపుమంట! ప్రజల సమస్యలు మరిచి, ఏదో ఒక సాకు పెట్టి నిన్న చేసిన నిరసన అసలు హడావుడి నటన ఫేక్ షో తప్పు మరేమీ కాదు.కాంగ్రెస్ కార్యకర్తలకు స్పష్టంగా చెబుతున్నాను:మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మధ్యలో ఆగిపోయిన బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయించండి. కలుషితమైన పాఠశాల అండర్‌గ్రౌండ్ నీటి సమస్యను పరిష్కరించండి.సుల్తాన్పూర్ గ్రామంలో హిందువుల ఇళ్ల మధ్య నడుస్తున్న మదర్సా గురించి మాట్లాడే దమ్ము ఉందా? ఆరు సంవత్సరాలుగా బస్సు రాని సుల్తాన్పూర్ గ్రామానికి బస్సు రాలేదు ఒక్కసారైనా ఆలోచించారా .బాలాపూర్ మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి, గుడి భూముల్లో కాంగ్రెస్ కార్యాలయాలు పెట్టుకున్న కాంగ్రెస్ పెద్ద నాయకులు అనేక కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి కష్టాలు, రోడ్ల దయనీయ పరిస్థితి ఇవి చూసే శక్తి లేదా?వీటిపై మీరు ఎప్పుడైనా గొంతు విప్పారా?లేదు.మీకు ప్రజలంటే పట్టింపు లేదు. సమస్యలంటే ఆరాటం లేదు.మీకు తెలిసింది ఒక్కటే ఫోటో ఫోజులు, నకిలీ నిరసనలు, మోడీ అభివృద్ధి చూసి కడుపుమంటతో చేసే హడావుడి!

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై ఆవగహన పెంచుకోవాలి



డాక్టర్ మహేందర్ రెడ్డి

**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ య-ువతీ-యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నారు.ఈ శిక్షణలో భాగంగా కరీంనగర్ నగునూర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ అనస్తీషియా నిపుణులు డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని, అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యం నేర్చుకోవాలి" అని పిలుపు నిచ్చారు. శిక్షణార్థులకు సిపీఆర్ పద్ధతి ప్రదర్శన చేశారు. మానికిన్ సహాయంతో ఛాతీపై ఒత్తిడి చేయడం, శ్వాసనాళాలను సక్రమంగా క్లియర్ చేయడం, మౌత్-టు-మౌత్ రెస్క్యూ బ్రీతింగ్ వంటి ముఖ్యమైన దశలను ప్రత్యక్షంగా వివరించారు. పాల్గొన్న యువతకు స్వయంగా ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు.సిపీఆర్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు, సాధారణ గాయాల సమయంలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలు,రక్తస్రావం ఆపే పద్ధతుల గురించి కూడా ఆయన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యం, ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర సమాజానికి అత్యంత అవసరమని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, ప్రతినిధులు రఘుపతి,శ్యామల,జిఎంఆర్ ఫౌండేషన్ ప్రిన్సిపల్ మహేష్, శిక్షకులు ప్రమోద్, నాగేంధర్, చిరంజీవి, కృష్ణవేణి, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల చిన్నారుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- అర్బన్ సిడిపిఓ మమత




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దివ్యాంగుల చిన్నారులను గుర్తించి, మరియు వారి యొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. మిర్యాలగూడ (అర్బన్) ప్రాజెక్టు పరిధిలో అర్బన్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు 3 రోజుల "పోషన్ భీ-పడాయి భీ" కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించుకొని, ముగింపు కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత మరియు సూపర్వైజర్లు షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ టీచర్ దివ్యాంగుల పిల్లలను గుర్తించడం మరియు వారి యొక్క సంరక్షణ గురించి అంగన్వాడీ టీచర్స్, తల్లిదండ్రులకు ఇవ్వవలసిన అవగాహనను మరియు గృహ సందర్శనల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్-17 నుండి అక్టోబర్-16 వరకు" పోషణ మాసం" కార్యక్రమాలు, నిర్ధేశించబడిన థీమ్స్ మరియు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు తప్పని సరిగ్గా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈరోజు పోషణ మాసం ప్రారంభోత్సవ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ ను నిర్వహించి, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, వాణి, లీలా కుమారి, నజీమా బేగం, నాగమణి, పద్మ. బ్లాక్ కో-ఆర్డినేటర్: కవిత, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఏ వర్గాలే తెలంగాణకు నిజమైన బలం




సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముజాహిద్

**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిడిఏ యాత్రపై విస్తృత చర్చ జరిగింది. వెనుకబడిన వర్గాల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## పిడిఏ యాత్రతో వెనుకబడిన వర్గాల హక్కుల సాధన

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ..పిడిఏ యాత్ర పేదలు, మధ్యతరగతి, రైతులు, నిరుద్యోగ యువత భవిష్యత్తును రక్షించే పోరాటమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన తర్వాత కూడా నిజమైన సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి ఇంకా దూరంగానే ఉన్నాయని విమర్శించారు. అక్టోబర్‌లో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో పిడిఏ యాత్ర చేపట్టి ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయాల దిశ చూపుతామని తెలిపారు.

## పేదలు-రైతుల పరిస్థితి మారలేదు : రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి

రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ, రాష్ట్రం వచ్చినా కూడా పేదలు, రైతులు, దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల పరిస్థితి ఏమాత్రం మారలేదని అన్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను పక్కనబెట్టి స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. సమాజిక న్యాయం కోసం సమాజ్‌వాది పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పిడిఏ యాత్ర చేపడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు శ్రీహరి ముదిరాజ్, మహమ్మద్ మీర్జా బేగ్, బోనాలు విజయకుమార్, మహమ్మద్ రిజ్వాన్ హుస్సేన్, మహమ్మద్ వాజిద్ సిద్ధిఖి, జానంపేట రాములు, రవికుమార్ భగెల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

పిఏసిఎస్ ఛైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 18 :** తొగుట మండలం గుడికందుల గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పిఏసిఎస్ ఛైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితునికి అందజేశారు.గుడికందుల గ్రామానికి చెందిన ముంద్రాతి సంజయ్ కి 13,500 రూపాయల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని తెలియజేశారు ఆపదలో ఉన్నటువంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాక రాజు, చింత బైరారెడ్డి,రాజంరెడ్డి గారి అనిల్ రెడ్డి, పైర బీరయ్య,మంకని ఎల్లయ్య, పులి బిరయ్య, వాసురి నరేష్,వాసూరి పర్షయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా సర్వే నివేదిక రిపోర్ట్ తయారు చేయాలి.

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ .




**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా లో సర్వే నివేదిక రిపోర్ట్ సంబంధిత శాఖ అధికారులతో గురువారం మినీ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు సంబంధింత శాఖ ల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో చిన్న తరహ ఖనిజాలు, ఇసుక పర్యావరణ అనుమతి ఇవ్వటం కోసము సుప్రీం కోర్ట్ ఆర్డర్స్ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ కేంద్ర అటవీ శాఖ వాతావరణమంత్రిత్వ శాఖ వారు పర్యావరణ అనుమతులు ఇచ్చే ముందు జిల్లా సర్వే నివేదికనుసమర్పించాలని తెలిపారు. ఈ జిల్లా సర్వే నివేదికను ఆదారంగా చేసుకొని స్టేట్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ వారు పర్యావరణ అనుమతులను జారి చేస్తారని తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోపు సమర్పించాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా సర్వే నివేదికను రాష్ట్ర కాలుష్య మండలికి అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా మైనింగ్ శాఖ ఏ. డీ. సత్యనారాయణ, ఇరిగేషన్ ఎస్ ఇ సీతారం,. ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్,గ్రౌండ్ వాటర్ రవి, టి జి ఏం డి సి శ్రీకాంత్ ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ వెంకటేశ్వర్లు సత్యనారాయణ రెడ్డి,,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు మొదలుపెట్టాలి

శంకర్ పల్లి పట్టణంలోని రిత్విక్ కాలనీలో



**నేటి సాక్షి ప్రతినిధి / శంకర్పల్లి న్యూస్( సుధాకర్ గౌడ్ ముదిలి :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల రిత్విక్ కాలనీలో సిసి రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని కాలనీవాసులు కోరుతున్నారు. నాలుగు నెలల క్రితం రిత్విక్ కాలనీలో సిసి రోడ్డు పనులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. కాగా కాంట్రాక్టర్ రోడ్డుపై ఒక అడుగు మేర మట్టి తీసి నెలలు గడుస్తున్న సీసీ రోడ్డు వేయకపోవడంతో వర్షం నీటితో ఆ రోడ్డు నిండిపోతున్నది. దీంతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డుపై నిలిచిన నీటిలోంచే నడకలు కొనసాగిస్తున్నారు. చిన్నపిల్లలు రోడ్డుపై నీరు నిలువ ఉండటంతో వారు ఎలాంటి ఆటలు ఆడుకోవడం లేదు. ఈ కాలనీలో సుమారు 65 ఇండ్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం లక్షల్లో ఇంటి పనులు చెల్లిస్తున్నారు. కాలనీలో రోడ్డుపై బుదద పేరుకుపోవడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## నేడు శంకర్‌పల్లి జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్

**నేటి సాక్షి ప్రతినిధి / శంకర్పల్లి న్యూస్ ( సుధాకర్ గౌడ్ ముదేలి :** నేడు శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్ క్రికెట్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని శంకర్‌పల్లి జోనల్ సెక్రెటరీ ప్రభాకర్ తెలిపారు. శంకర్‌పల్లి జోన్ లోని అన్ని పాఠశాలల క్రీడాకారులు అందరూ సద్వినియోగ పర్చుకోగలరని కోరారు. ప్రతి పాఠశాల నుండి అండర్ -14 బాలురు ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2012 జనవరి 1తరువాత జన్మించినవారు)అండర్ -17 బాయ్ ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2009 జనవరి 1తరువాత జన్మించిన వారు) ప్రతి ఒక్కరు తమ పాఠశాల నుండి బోనఫైడ్, ఆధార్, ఎలిజిబిలిటీ, ఫారం నింపి తప్పకుండా తీసుకొని రావాలి, లేనిచో క్రీడల్లో పాల్గొనుటకు అవకాశం ఉండదన్నారు. అందరూ గమనించాలన్నారు. (ఎవరి క్రికెట్ కిట్టు వారే తీసుకురావాలి) మరిన్ని వివరాల కొరకు ఈ నెంబర్ ను (9912183921) సంప్రదించాలన్నారు.

## కోక్కెర తెగులు వ్యాధికి టీకాలు వేయించాలి

కోళ్లకు టీకాలు వేయిస్తున్న: డాక్టర్ భాస్కర్




**నేటి సాక్షి: పాములపాడు సెప్టెంబర్ 18 :** కోళ్లలో వచ్చే కోక్కెర తెగులు వ్యాధికి ప్రతి గురువారం టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులను కోరారు. కోళ్లలో ప్రతి గురువారం కొక్కెర తెగులు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.75% సబ్సిడీతో అందిస్తున్న గడ్డి జొన్నలను వినియోగించుకుని పశు గ్రాస పెంపకం చేపట్టాలి.150 రూపాయలకే అందిస్తున్న 90% పేయ్యదూడలు మాత్రమే పొందేందుకు రైతు సోదరులు SSS ఎద సూదులు వినియో గించుకోవాలి. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న మినీ గోకులాలు, గడ్డి జొన్నలు మరియు అన్ని రకాల వ్యాధి నివారణ టీకాలు వినియోగించుకుని పాల ఉత్పత్తి పెంచాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక పశు వైద్య సిబ్బందిసిబ్బంది స్వాతి, తిరుమలేష్ ,కవిత మరియు గోపాలమిత్ర మున్వర్ భాష పాల్గొన్నారు.

## పోతశెట్టిపల్లి పాఠశాలలో ప్రత్యేక శిబిరం....



**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా .కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి పాఠశాలలో బుధవారం నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె హుస్సేన్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వల్ల కలిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. జాతీయ భవం, క్రమశిక్షణ, శ్రమ పట్ల అవగాహన, కలుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థి దశలో నుండి ఎన్ఎస్ఎస్ వాలంటరీ ప్రయోగాన్ని , సమాజ సేవ కోసం అవగాహన , కలుగుతుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ వల్ల జరిగే కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె వెంకటేశ్వర్లు ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరంలో విద్యార్థులకు కావలసిన ప్రయోగాలను. చెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రాజేష్, దుర్గాప్రసాద్, కారోబార్ దుర్గయ్య , గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. వారికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కే నాగేందర్ పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌కు ఘనంగా సన్మానం





- ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్-సి.గోవిందుకు ఘనంగా సన్మానం చేసిన మాల మహానాడు నాయకులు.

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 18 :** మండల కేంద్రమైన పాములపాడులో, ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం నూతన చైర్మన్-సి.గోవిందు కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి డక్కా.శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో డివిఎంసి మెంబర్-లింగాల. నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధులు కలబండి.మోషే, కృష్ణానగర్ టిడిపి నాయకులు ముడియాల.సుబ్బారెడ్డి, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) అధ్యక్షుడు-ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర విలేకరులతో కలిసి శాలువాలు కప్పి, జ్ఞాపికను ఆవిష్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ పాములపాడు మండల టిడిపి నాయకులు- సి.గోవింద్ కు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య లు ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘానికి చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇవ్వడం చాలా గర్వకారణం అన్నారు. ఎందుకంటే టిడిపిలో గోవిందు మొదటినుండి పార్టీ అభివృద్ధి కోసం, మచ్చలేని నాయకుడిగా ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన సేవలను గుర్తించి చైర్మన్ పదవి ఇవ్వడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోవిందుకు ప్రజాసంఘాల నాయకులు, పత్రికా విలేకరులు తీపి గుర్తులుగా స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

## బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలి



- యాసంగి 2024-25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలి.
- రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నేటి సాక్షి :** జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన రైస్ మిల్లర్లను గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు.అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్యాడి ఇవ్వడానికి వీలు లేదని, తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, గ్యాప్ ఎక్కడ కూడా లేకుండా చూడాలన్నారు. ఎఫ్‌సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు. జిల్లాలో స్థల కొరత ఉండకుండా గోదామును ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు ఎఫ్‌సీఐ చర్యలు తీసుకోవాలని, అలాగే బియ్యం నిల్వ రవాణా సులభతరం చేసేందుకు రైల్వే వ్యాగన్ ల కేటాయింపు పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్ ,శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.


## అసంపూర్తిగా నూతన గ్రామ పంచాయతీ భవనం

పూర్తి చేయాలని ఎంపీడీవో కు వినతి

**నేటిసాక్షి,ఎండపల్లి:** మండలంలోని గుల్లకోట గ్రామంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనంను పూర్తి చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని విద్యాభిమానులు, సామాజిక సేవకులు శ్రీజ లక్ష్మీరాజం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండి పగుళ్లు ఏర్పడి, వర్షాకాలంలో నీళ్లు లోపలికి రావడంతో పాటు గోడలకు పదును చేరి గ్రామ రికార్డులకు రక్షణ లేకుండా పోతుందేమోనని ఆందోళన చెంది, స్థానికురాలిగా గ్రామపంచాయతీ సమస్యను తెలియజేస్తూ.. గత ప్రభుత్వం తెలంగాణలోని అన్ని గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలను తొలగించి నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగా గుల్లకోట గ్రామానికి కూడా నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరై కొంత పనులు జరిగాక అసంపూర్తిగా నిర్మాణం అగిపోయి నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాలేక, మరోపక్క ఉన్నటువంటి పాత గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని పాత భవనంలో కూడా సరైన వసతులు లేక పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బుధవారం జరిగిన ప్రజా పాలన దినోత్సవానికి గ్రామపంచాయతీకి హాజరైన క్రమంలో ఈ రకమైన పరిస్థితిని ప్రజలు గమనించడంతో సమస్య వెలుగులోకి వచ్చిందని, వర్షాకాలంలో గోడలకుపై కప్పుకు పగుళ్లు ఏర్పడి పైకప్పు నుంచి నీరు కురవడంతో పాటు స్టోర్‌రూం, గోడలకు పదును వచ్చి కూలి పోయే ప్రమాదం లేక పోలేదని, అదేవిధంగా రికార్డులకు, వస్తువులకు సైతం రక్షణ లేకుండా పోయిందని స్థానిక నివాసురాలిగా ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇప్పటికైనా నూతనంగా కొలువు తీరిన ప్రజా ప్రభుత్వం అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవనంను పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించి, గ్రామంలోని పలు కాలనీలో వర్షాలకు బురదమయైన రోడ్లును మట్టితో నైనా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరుతూ గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు.



## వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని వినతి



- వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని డిటి పటాన్ బాబుకు వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌ఏలు

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 18 :** ఎంతోకాలంగా పరిష్కరించకుండా పెండింగ్ ఉన్న ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు సద్దల పరమేశ్వరుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు లోనికి వచ్చి దాదాపుగా 16 నెలలు గడిచిన వీఆర్ఏలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదన్నారు తక్షణమే వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని నామిని వీఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏల జీతాలను21000 పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 19 తేదీన తాసిల్దార్ కార్యాలయం 20 తేదీన ఆర్డీవో కార్యాలయం దగ్గర 22వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు కావున వీఆర్ఏలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలన్నారు అనంతరం వీఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దార్ పటాన్ బాబుకు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మౌలాలి చంద్రుడు వెంకటరమణ మూర్తిజ లక్ష్మీదేవి లావణ్య అహ్మద్ పెద్ద ఈశ్వరయ్య రఫి తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" అందుకున్న రాజేందర్ రెడ్డి



**నేటి సాక్షి - హనుమకొండ :**కేంద్ర మంత్రి గౌరవనీయ జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా "బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" అందుకున్న వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డిని ఆయన చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి (1994%–%95) మిత్ర బృందం ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

### రెండు దశాబ్దాలుగా విద్యా బోధనలో విశిష్ట సేవ

లెక్చరర్‌గా రెండు దశాబ్దాల పాటు విద్యా బోధన చేసి అనేకమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించిన రాజేందర్ రెడ్డి, విద్యారంగంలో సుదీర్ఘ అనుభవాన్ని సంపాదించారు. కార్పొరేట్ కాలేజీలకు సమానంగా హనుమకొండ పట్టణంలో రాజస్థాన్–కోటా శైలిలో వైబ్రెంట్ అకాడమీని స్థాపించి, అనతి కాలంలోనే దక్షిణ తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగించారు.

### నాణ్యమైన విద్య - పోషకాహారం ప్రత్యేకత

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని కూడా అందించడం ద్వారా వైబ్రెంట్ అకాడమీ తల్లిదండ్రుల విశ్వాసాన్ని చూరగొంది. ఈ ప్రత్యేకతతో అనేక మంది విద్యార్థులు ఈ సంస్థలో చేరి విద్యను అభ్యసిస్తున్నారు.

### అవార్డు సాధన - మిత్రుల ఆనందం

విద్యారంగంలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ రాజ్ న్యూస్ సంస్థ ఈ విద్యా సంవత్సరంలో రాజేందర్ రెడ్డికి "బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రధానం చేసింది. ఈ అవార్డు రావడం పట్ల చిన్ననాటి మిత్రులైన 10వ తరగతి 1994%–%95 బ్యాచ్ స్నేహితులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లావుడియా రాజు నాయక్, రాజేశ్వరరావు, రాజయ్య, రఘుపతి, సత్యనారాయణ, రాజేందర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, మల్లికార్జున్, రవి, రమేష్, తిరుపతి, సుధాకర్, సుల్తాన్, నాగరాజు, సునీత, సౌందర్య తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.

# శబరమ్మా మా ఇళ్లలోకి వరదనీరు వస్తోంది..

- **భయపడవద్దు మీ వద్దకు అధికారులను పంపుతున్నా ఆధుకుంటాం.**

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వరద బాధితులకు భరోసా

**నేటి సాక్షి 18 :నంద్యాల ఆళ్లగడ్డ :** శబరమ్మా మా ఊరును వరదనీరు చుట్టు ముట్టింది, మా ఇళ్లలోకి వరద నీరు చేరింది మమ్మల్ని ఆదుకోవాలని వరద భాధితులు ఫోన్ ద్వారా వరద నీటి ప్రవాహం, ఇళ్లలోకి వరద నీరు చేరిన దృశ్యాలు వీడియో కాల్ ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలుపడంతో వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి వరద బాధితుల వద్దకు పంపింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామంలో గురువారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిచింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి హరివరం గ్రామ ఎస్ సి కాలనీని చుట్టు ముట్టి ఇళ్లలోకి వరద నీరు చేరి నిరుపేదలకు చెందిన ధాన్యం, తిను బండారాలు, బట్టలు, వస్తువులు తడిచిపోయాయి. కొన్ని వరద నీటిలో కొట్టుకుపోయాయి. బాధితులకు దిక్కుతోచక వెంటనే గ్రామానికి చెందిన పెద్ద చంద్రుడు, చెన్నయ్యలు గురువారం తెల్లవారుజాముననే నంద్యాల



ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీడియో కాల్ ద్వారా ఫోన్ చేయగా ఆమె వెంటనే స్పందించి వరద ప్రవాహాన్ని, ఉధృతిని వీడియో కాల్ ద్వారా చూసి మీరు భయపడవద్దు, అధికారులు మీ వద్దకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేస్తారన్న భరోసా ఇచ్చి వెంటనే అన్ని శాఖల



అధికారులను అప్రమత్తం చేసి హుటా హుటిన హరివరం గ్రామానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపి వరద భాదితులకు అండగా నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంటనే ఫోన్ ద్వారా స్పందించి అధికారులను పంపడం పట్ల గ్రామస్తులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార స్ఫూర్తికి ఊపిరి నరేంద్ర మోడీ



- **ఘనంగా మోదీ 75వ జన్మదిన వేడుకలు**
- **చిత్రపటానికి పాలాభిషేకం**

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 18 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు, బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచనల మేరకు విశ్వ నాయకుడు, పరమ పూజ్యుడు మరియు భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన పాములపాడు లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండే బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మురళీమోహన్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వస్తువుపై జీఎస్టీ భారం తగ్గించడం చాలా ఆనందకరమని అన్నారు. ఆయన రాజకీయ జీవితంలోనే కాకుండా దేశానికి కూడా అత్యంత కీలకమైన సంవత్సరం అని చెప్పవచ్చు. కొత్త కూటమి రాజకీయాలు, ఆర్థిక సవాళ్లు అన్ని కలిపి మోదీ ఎదుట పరీక్షల పర్వతంలా నిలిచాయని , ఆయన గత ప్రయాణం చూస్తే ప్రతీ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకుని తిరిగి మరింత బలంగా ముందుకు సాగిన ఉదాహరణలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలకు పెద్ద బహుమానం ఆగస్టు 15న ఎర్రకోట నుంచి మోదీ చరిత్రాత్మక జిఎస్టి సవరణలను ప్రకటించారు. ఇకపై రెండు మాత్రమే ట్యాక్స్ స్లాబ్‌లు ఉంటాయని 5 శాతం, 18 శాతం. ఎలక్ట్రానిక్స్ వరకు అనేక వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఈ కొత్త విధానం సెప్టెంబర్ 22 నుంచి, అంటే నవరాత్రి మొదటి రోజున అమలులోకి వస్తుందనీ, పండుగ సీజన్‌లో ప్రజలకు ఇది డబుల్ గిఫ్ట్‌గా మారనుంది అన్నారు. ఆయన 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో మోదీ రాజకీయ జీవితమే ప్రమాదంలో పడింది. కానీ ఆ సంక్షోభాన్ని అధిగమించి గుజరాత్‌ను అభివృద్ధి రాష్ట్రంగా నిలబెట్టారు. ఆ మోడల్ ఆయనను జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. అలాగే కరోనా సమయంలో కూడా విమర్శలు ఎదురైనా ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని అమలు చేసి భారత్‌ను ఆత్మనిర్భర్ వైపు నడిపించారు. 2024 ఎన్నికలు , కూటమి రాజకీయాల్లోనూ సత్తా చాటారు. 2024లో బిజెపి కి పూర్తి మెజార్టీ రాకపోవడంతో కూటమి ప్రభుత్వాన్ని మోదీ నడపాల్సి వచ్చింది. చాలా మంది ఇది ఆయన చివరి దశ అని భావించారు. కానీ కేవలం ఏడాదిలోనే హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో వరుస విజయాలు సాధించి విమ–ర్శకులను ఆశ్చర్యపరిచారు. వక్ఫ్ సవరణ బిల్లు, సి ఎ ఎ అమలు వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లడం ఆయన కూటమి రాజకీయాల్లోనూ తన దృఢత కోల్పోలేదని చూపించింది. 75 ఏళ్ల వయసులోనూ కొత్త శక్తి దేశ ఆర్థిక వ్యవస్థ మూడో అతిపెద్దదిగా ఎదగబోతున్న సమయంలో మోదీకి వచ్చే ప్రతి సవాలు కొత్త అవకాశంగా మారుతోంది అని. ప్రధాని 75వ జన్మదినాన్ని ఆహ్వానిస్తున్న ఈ సమయంలో, ఆయన రాజకీయ జీవితం ముగుస్తుందని ఊహించినవారి అంచనాలు విస్మృతిలో కలిసిపోయాయి. సవాళ్లు ఎంత ఉన్నా, మోదీ వాటిని విజయాల మెట్లుగా మలచుకుంటూ భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన అధ్యాయం రాస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల సేవ పక్వాడ్ కన్వీనర్, కో కన్వీనర్ లింగాల గోపాల కృష్ణయ్య, నాగలింగమయ్య, మండల మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ బేగ్, హాస్పిటల్స్ సిబ్బంది జి మల్లికార్జున, నారాయణదాసు, నాగేశ్వర రావు, మా భాష సలాం, అలీ భాష, బాలస్వామి, నాగరాజు, శ్రీనివాసుల రెడ్డి, అబ్రహం, బిజెపి గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్రెష్ ఆఫ్ కంపెనీ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

**నేటి సాక్షి ప్రతినిధి, దుబాయ్ : ( కోక్కుల వంశీ :**వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా దుబాయిలోని బార్ దుబాయ్ ప్రాంతంలో ఫ్రెష్ ఆఫ్ కంపెనీ అధినేత మోతె రాములు మరియు చందుర్తి – రుద్రంగి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ వేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలని, ఎములాడ రాజన్న మరెన్నో పదవులు రావాలని మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని మనసారా ఆ రాజన్న దేవుణ్ణి వేడుకుంటునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతె రాములు,భరత్,లచ్చయ్య, వెంకన్న, యువ నాయకులు పొగుల మహేష్, లక్ష్మణ్, నర్సయ్య, మనోహర్,కొమిరె



ప్రశాంత్,ప్రవీణ్ ,గణేష్ బిలవేని ప్రవీణ్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే శిక్షార్హులే

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన దివ్యాంగులు మరియు వయోవృద్ధుల జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను విస్మరించే వారసులు, కొడుకులు, కోడళ్ళకు చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు.

**సీనియర్ సిటిజన్లకు సత్వర న్యాయం:** వృద్ధుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించిన కలెక్టర్, వారసులకు కౌన్సెలింగ్ నిర్వహించి చైతన్యం కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై దృష్టి :** దివ్యాంగుల సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూడీఐడి కార్డులు, బస్సు–రైల్వే పాసుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రేషన్ షాపుల్లో దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, అన్ని కార్యాలయాల్లో ర్యాంపులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అవగాహన- రక్షణ చర్యలు :**వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో పోలీసు శాఖతో సమన్వయం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆస్తి బదిలీ చేసే సమయంలో 'కండిషన్ గిఫ్ట్ డీల్' చేసుకుంటే పోషణ ఫిర్యాదులు తగ్గే అవకాశం ఉందని సూచించారు. పోలీస్ స్టేషన్లలో చట్టాలపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**అంధులు-బధిరుల కోసం ప్రత్యేక చర్యలు :** జిల్లాలో అంధుల పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అంధులకు ఎలక్ట్రికల్ స్టిక్‌లు ఇవ్వాలని, బధిరుల కోసం ప్రత్యేక గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వికలాంగులకు పాఠశాలల్లో స్వీపర్, శానిటేషన్ పోస్టులు కేటాయించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

**కమిటీ సమీక్ష - సూచనలు :** దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం పాటల పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగ కల్పనలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, అదనపు జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, అదనపు జెడ్పీ సిఇవో నరేష్, సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, కౌన్సిలేషన్ అధికారులు పీసీ హనుమంత రెడ్డి, పబ్బ శివానందం, ఒజ్జల బుచ్చిరెడ్డి, సభ్యులు కరుణ, గంగాధర్, ప్రకాష్ రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ గేమ్స్ కు యువకుడి బలి

### జగిత్యాల విద్యార్థి ఆత్మహత్య



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా విద్యార్థి రాహుల్ (బీటెక్ విద్యార్థి) ఆత్మహత్య సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కొంతకాలంగా ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ దానికే బానిసయ్యాడు. ఈ వ్యసనం కారణంగానే తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటన తండ్రి మందలించాడని, కుమారుడు తీవ్ర ఆవేదనలో మునిగిపోయాడని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

**తండ్రి మందలించాడని :**తండ్రి శ్రీనివాస్ మందలించడమే రాహుల్ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశిందని బంధువులు చెబుతున్నారు. దీంతో రాహుల్ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటనతో కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై రాహుల్ మృతదేహం వద్ద విలపిస్తున్నారు.

**ప్రాణాలు తీస్తున్న 'ఆన్ లైన్ గేమ్స్' :** ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై విద్యార్థులు ఇలాంటి దుస్థితికి చేరుకోవడం దురదృష్టకరమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలను పర్యవేక్షించి, ఆన్‌లైన్ గేమ్‌ల మత్తు నుంచి దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థి ఆత్మహత్యతో జగిత్యాల పట్టణంలో దుఃఖఛాయలు అలుముకున్నాయి.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షునిగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వం తరఫున దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జగిత్యాల జిల్లా దివ్యాంగుల ప్రభుత్వ కమిటీ సభ్యునిగా నియామకం జరిగింది. ఈ కమిటీ సభ్యులుగా అబ్దుల్ అజీజ్ (శారీరక వైకల్యం), నులిగొండ భాస్కర్ (శారీరక వైకల్యం), శ్రవణ్‌కుమార్ (వినికిడి లోపం), ధనలక్ష్మి (దృష్టి లోపం), బి. శంకర్ (దృష్టి లోపం) ఎంపికయ్యారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యం అవుతున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన సమావేశమయ్యే ఈ కమిటీ, జగిత్యాల జిల్లా దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనుంది. 'దివ్యాంగుల హక్కులు – సమస్యల పరిష్కారం కోసం కొత్త కమిటీ రూపుదిద్దుకుంది' అనే నినాదంతో ఈ కమిటీ ముందుకు సాగనుంది.